నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం మార్చి 21, 2025

రూ.1071.48 కోట్ల అంచనాలతో..

బల్దియా బడ్జెట్ ఆమోదం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2025-26 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలకవర్గం ఆమోదించింది. ముందుగా మాజీ కౌన్సిలర్ ఏకుల కోర్నేల్ మృతి పట్ల కౌన్సిల్ 2నిమిషాల మౌనం పాటించింది. ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు. రూ.1071కోట్ల 48లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో పాలకవర్గం బడ్జెట్‌ను ఆమోదించింది. ఇందులో రూ.337కోట్ల38లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల10లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ.600కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.

అనంతరం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ బల్దియా మహా బడ్జెట్‌ను రూ.1071.48 కోట్లతో ప్రవేశపెట్టి ఆమోదించుకున్నట్టు తెలిపారు. ఈ అభివద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అన్ని విధాలా సుందరంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో టెక్స్ టైల్ పార్క్, విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్టాంగ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు శరవేగంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని. అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివద్ధి చేస్తామన్నారు. బల్దియా సొంత ఆదాయం ద్వారా వచ్చే రూ.337కోట్ల38లక్షలలో రూ.100 కోట్లు సిబ్బంది జీత భత్యాలు, రూ.29 కోట్ల 92 లక్షలు పారిశుధ్య నిర్వహణకు, రూ.34 కోట్ల 30 లక్షలు విద్యుత్ చెల్లింపులకు, రూ.33 కోట్ల 74 లక్షలు గ్రీన్ బడ్జెట్‌కు, రూ.41 కోట్ల 5 లక్షలు ఇంజనీరింగ్ విభాగానికి, రూ.21 కోట్ల 15 లక్షలు సాధారణ నిర్వహణకు, కోటి40లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి50లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు. విలీన గ్రామాలలో,బలహీనవర్గాలు నివసించే ప్రాంతాల్లోని మురికివాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.24కోట్ల77లక్షలు, ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధశాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు రూ.10కోట్ల40లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకుగాను రూ.39కోట్ల15లక్షలు కేటాయించినట్టు తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రూ.187కోట్లు స్టాంప్ డ్యూటీ నిధులను ముఖ్యమంత్రి మంజూరు చేయడం వల్ల ఈ సంవత్సరం బడ్జెట్ పెరిగిందని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులకు, ఎలక్ట్రికల్ వర్కర్లలకు జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాస్‌లో అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించేందుకు తోడ్పడిందన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, డెప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడిన బడ్జెట్

వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయాన్ని సమకూర్చుకోకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదాయం మీదనే నడుస్తుంది. దీంతోనే బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇది సరైనది కాదు. ప్రజల దగ్గరు నుంచి రావాల్సిన పన్నులు వసూలు చేసి ధనవంతుల దగ్గర పెండింగ్ ఉన్న డబ్బులను వసూలు చేయాలి. గత బడ్జెట్లో రూ.117కోట్లు వసూలు చేయాలను కున్నప్పటికీ రూ.72కోట్లు మాత్రం వసూలు చేశారు.



సింగారపు బాబు (సీపీఐ(ఎం) జిల్లా నాయకులు)

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు షురూ..



163సెక్షన్ అమలు

ఆందోళనొద్దు.. : డాక్టర్ ఎ. రవీందర్‌రెడ్డి మహబూబాబాద్ డీఈఓ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు జిల్లా విద్యాశా ఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పేపర్లు మాత్రం ఉదయం 9.30 గంటల నుండి 11.00 గంటల వరకే పరీక్షలను నిర్వహించనున్నారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద శుక్రవారం నుండి 163 సెక్షన్‌ను విధించినట్లు ఇప్పటికే వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రకటించారు.పదో తరగతి పరీక్షలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆయా జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులతో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన చర్యల విషయమై చర్చించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల ముందు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు ఎండదెబ్బ పడ్డ విద్యార్థులకు వైద్య సేవలందించడానికి ఒఆర్‌ఎస్ పాకెట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు.

హన్మకొండ : హన్మకొండ జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కెజీబివి, మోడల్, టిఆర్‌ఇఐఎస్, మైనార్టీ రెసిడెన్షియల్స్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా పరిషత్ పాఠశాలలు మొత్తంగా 318 వున్నాయి. పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 67పరీక్షా కేంద్రాలున్నాయి. 67 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 67 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 67 మందితో సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను నియమించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 4బృందాలలో ముగ్గురు సభ్యులతో ఏర్పాటు చేశారు. 700 మంది ఇన్విజిలేటర్లు విధులను నిర్వహించనున్నారు.

41 పాఠశాలలో సిసి కెమెరాలు లేవు..

హన్మకొండ జిల్లాలో 41 జడ్పీ, ప్రభుత్వ, ఎంజెబిటి, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీసీ కెమెరాలు లేవు. 26 ప్రైవేటు పాఠశాలల్లో సీసీ కెమెరాలను ఇప్పటికే ఏర్పాటుచేశారు.

వరంగల్ : వరంగల్ జిల్లాలో 49పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 9,237 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 49 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 49 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, నలుగురు కస్టోడియన్లు, 559 మంది ఇన్విజిలేటర్లు పదో తరగతి పరీక్షల్లో విధులను నిర్వహించనున్నారు. 33 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలున్నాయి.

విద్యార్థులు ఆందోళన చెందొద్దు

పదో తరగతి విద్యార్థులు ఆందోళన చెందొద్దు. పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకొని ఒత్తిడిని తగ్గించుకోవాలి. టెన్షన్ పడితే చదివిన పాఠ్యాంశాలను కూడా మరిచిపోయే ప్రమాదముంటుంది. కాబట్టి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలి. కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. వైద్య సేవలను సైతం ప్రతి పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేశాం. ఎలాంటి అనుమా నాలున్నా ఇన్విజిలేటర్లతో మాట్లాడి నివృత్తి చేసుకోవాలి.



డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి, డిఇఓ, మహబూబాబాద్

జనగామ : జనగామ జిల్లాలో 6,238 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారు. మొత్తం 41 పరీక్షా కేంద్రాలను పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేశారు. 41 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 41 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 2 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 41 సిట్టింగ్ స్క్వాడ్‌లు 350 మంది ఇన్విజిలేటర్లు విధులను నిర్వహించనున్నారు. 41 మంది ఆశా వర్కర్లు పరీక్షా కేంద్రాల్లో వైద్య సేవలందించనున్నారు.

ములుగు : ములుగు జిల్లాలో 115 పాఠశాలలుండగా, పదో తరగతి పరీక్షలను మొత్తం 3,134 మంది విద్యార్థులు రాస్తున్నారు. 21 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 21 మంది చీఫ్ సూప రింటెండెంట్లు, 21 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 200 మంది ఇన్విజిలేటర్లు, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు.

భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లాలో 121 ఉన్నత పాఠశాలలకు సంబంధించిన పదో తరగతి విద్యార్థులు 3,449 మంది పరీక్షలు రాయనున్నారు. 20 పరీక్షా కేంద్రాలలో పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, ముగ్గురు కస్టోడియన్లు, 2 సిట్టింగ్ స్క్వాడ్‌లు, 230 మంది ఇన్విజిలేటర్లు విధులను నిర్వహించనున్నారు.

పండ్ల మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- వ్యాపారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలి

- పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ముసలమ్మకుంట శివారులో ఏర్పాటు చేసిన నూతన మామిడిపండ్ల మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ముసలమ్మకుంట గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడి పడ్ల మార్కెట్‌ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ వ్యాపారులు తమ లాభాల కంటే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యాపారం చేయాలన్నారు. ఆర్గానిక్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం



అభినందనీయమన్నారు. మామిడిపండ్ల మార్కెట్‌లో మరుగుదొడ్ల నిర్మాణానికి సిడిఎస్ నిధుల నుండి రూ.20లక్షలు మంజూరు చేశారు. వరంగల్ మార్కెట్ పరిధి చాలా పెద్దదని, ఈ మార్కెట్ ద్వారా ప్రత్య క్షంగా, పరోక్షంగా వేలాది మంది ఉపాధి అవకాశాలు లభిస్తు న్నాయన్నారు. వ్యాపారులు, మార్కెట్ అధికారులు కార్మికుల అవసరాలను తీర్చాలన్నారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా మార్కెట్ రహదారుల నిర్మాణం చేపడతామన్నారు. ఈ సందర్భంగా మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద ఆసామి నిమ్మని శేఖర్‌రావును ఎమ్మెల్యేతో కలిసి మంత్రి సత్కరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వరంగల్ మార్కెట్ ఎక్కువగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. తనవంతుగా సిడిఎస్ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేశారు. పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం డీపీఆర్ తయారు చేయించి మంత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. 14వ డివిజన్ అభివృద్ధికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎనుమాముల పండ్ల మార్కెట్‌లో గురువారం మామిడికాయలకు రికార్డు ధర పలికింది. టన్ను మామిడికాయలకు రూ.లక్ష22వేలు ఆల్ టైం రికార్డు ధర పలికింది. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, పర్సనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, జేడీఎం శ్రీనివాస్, పండ్ల మార్కెట్ అధ్యక్షుడు వెల్ది సాంబయ్య స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వికలాంగులకు భరోసా కరువు

బండరాళ్లతో వికలాంగుల నిరసన

నవతెలంగాణ-వర్ధన్నపేట

బడ్జెట్‌లో వికలాంగులకు ప్రభుత్వ భరోసా కల్పించలేదని వికలాంగులు బండరాల్లు నెత్తిపై పెట్టుకుని వినూత్న నిరసన చేసిన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో గురువారం చోటుచేసుకుంది. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ బడ్జెట్‌ను సవరించి వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



రాష్ట్రంలో దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వని ఆర్థికమంత్రి బట్టి విక్రమార్క తీరు దురదష్టకరమని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షరీఫ్, సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, సంఘం నాయకులు ఆకారపు వెంకన్న, తలారి సహదేవుడు, ఓట్టేపాక ముత్తయ్య, రాయపర్తి, మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'మన అగ్రిటెక్' సేవలు అభినందనీయం

- జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆధునిక వ్యవసాయంలో రైతులకు మన అగ్రిటెక్ అందిస్తున్న సేవలు అభినందనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి అన్నారు. ఏనమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్‌ను గురువారం జిల్లా కలెక్టర్ సత్యశారద సందర్శించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డితో కలిసి డ్రోన్ స్ప్రేయర్‌ను కలెక్టర్ ప్రారంభించారు.



ఈ సందర్భంగా మన అగ్రిటెక్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ వీక్షించి వాటి పని విధానాన్ని సంస్థ ఎండీ పాషికంటి రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనఅగ్రిటెక్ ఎండీ పాషికంటి రమేష్ ఆధునిక వ్యవసాయంలో రైతులకు మన అగ్రిటెక్ ద్వారా 8ఏండ్లుగా రైతులకు అందిస్తున్న సేవలను ఛాయాచిత్రాల ద్వారా కలెక్టర్‌కు వివరించారు. భవిష్యత్తులో తాము అందిస్తున్న ఆధునిక వ్యవసాయ పరికరాలకు రైతులకు కావాల్సిన సబ్సిడీ కల్పించి తోడ్పాటు అందించాలని కలెక్టర్‌ను కోరగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు పాషికంటి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి గుగులోతు రెడ్డి, మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మన అగ్రిటెక్ ఉద్యోగులు పాల్గొన్నారు.



సర్క్యులేషన్ ఇన్‌చార్జి గుర్రాల శ్రీనివాస్‌కు పరామర్శ

ఆయన తండ్రి మల్లయ్య మతదేహానికి ఘన నివాళులు

నవతెలంగాణ-వరంగల్

నవతెలంగాణ దినపత్రిక వరంగల్ రీజియన్ సర్క్యులేషన్ ఇన్‌చార్జి గుర్రాల శ్రీనివాస్ తండ్రి మల్లయ్య గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ రీజియన్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు, వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి బొక్కా దయాకర్ శ్రీనివాస్ ఇంటివద్దకెళ్లి మల్లయ్య మృతదేహానికి నివాళ్లర్పించారు. అనంతరం శ్రీనివాస్‌కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ హన్మకొండ ఇన్‌చార్జి సదిరం ప్రశాంత్, నవతెలంగాణ బుక్‌హౌజ్ మేనేజర్ బండారి బాబు, విలేకర్లు ఈర్ల ఈర్ల సురేందర్, బావండ్లపెల్లి కిరణ్ పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే

నవతెలంగాణ-నర్సంపేట



స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. గురువారం పట్టణంలో 3వ రోజు చేపట్టిన సర్వేలో పలు వార్డులకు చెందిన ప్రజలు సమస్యలను ఏకరువు పెట్టారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వడంలో జాప్యం చేస్తుందన్నారు.రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ అధికారులు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు దార మహేందర్, వెంకన్న సరిత, మల్లేషం, పస్తం ఎల్లయ్య, అలవాల బాబు పాల్గొన్నారు.

త్వరలో ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డులు

ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ

త్వరలోనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పూర్తిగా నగదు రహిత చికిత్స అందించేలా హెల్త్‌కార్డులు ఇస్తామని, ఈ సదుపాయం ప్రైవేటు ఉపా ధ్యాయులకు కూడా వర్తింపచేసేలాఉత్తర్వులు ఇప్పిస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన అనంతరం శ్రీపాల్‌రెడ్డి నెక్కొండ మండలాన్ని సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. శ్రీపాల రెడ్డి



మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా వారి గొంతులు శాసనమండలిలో వినిపిస్తానని, సిపిఎస్ విధానం రద్దు, ఏకీకృత సర్వీస్ నిబంధనల రూపకల్పన, ఏసేసా ఉద్యోగులకు మినిమం టైంస్కేలు వచ్చే విధంగా, మే మాసంలో బదిలీలు పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇప్పిస్తానన్నారు. సమావేశంలో శ్రీపాల్‌రెడ్డిని నెక్కొండ హైస్కూల్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రంగారావు, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, నక్కిరెడ్డి మహేందర్, మండల మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గేట్ ఫలితాల్లో రేవంత్‌కు ఫస్ట్ ర్యాంక్

నవతెలంగాణ కాశిబుగ్గ

గేట్-2025 ఫలితాల్లో గ్రేటర్ వరంగల్ దేశాయిపేట ప్రాంతానికి చెందిన కీర్తి రేవంత్‌కుమార్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ విభాగంలో ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించినట్లు ఆయన తండ్రి కీర్తి నాగరాజు తెలిపారు. బుధవారం విడుదలైన గేట్



ఫలితాలలో కీర్తి రేవంత్‌కుమార్ మొత్తం 100మార్కులకు గాను 74.67మార్కులు రాగా స్కోర్ దేశంలో మొదటి ర్యాంకు సాధించడం జరిగిందన్నారు.కాగా ఆల్ ఇండియాలో మొదటి ర్యాంకు సాధించిన రేవంత్‌కుమార్‌ను ఆయన తల్లిదండ్రులతో పాటు బంధువులు దేశాయిపేట, ఎనుమాముల ప్రాంతవాసులు అభినందనలు తెలిపారు. కష్టపడి చదివినందుకు ఆలిండియా మొదటి ర్యాంకు రావడం పట్ల రేవంత్ ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఆదర్శం ఉడుత మౌనిక

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రభుత్వ ఉద్యోగం పొంది విద్యార్థులకు ఆదర్శంగా ఉడుత మౌనిక బిసి బిడ్డ నిలిచారని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన ఉడుత రాజన్న-రమ దంపతుల రెండో కుమార్తె మౌనిక ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (సూపర్వైజర్)



గ్రేడ్ వన్ ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో మంచిర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా మౌనికను సాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. అనంతరం మాట్లాడుతూ మౌనికను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలోని బీసీ బిడ్డలందరూ కష్టపడి చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కొలువు అందరికీ రాకపోయినా ఇతర రంగాలలో రాణించడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగ భద్రయ్య, దేవులపల్లి శ్రీనివాస్, చింతకింది శ్రీహరి, కడియాల క్రాంతి, సామల లక్ష్మీనారాయణ, వేముల రాజు, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

రైతులపై బీఆర్ఎస్ నేతల కపట ప్రేమ

ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పదేళ్ళ రైతాంగ సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నేతలు నేడు మొసలికన్నీరు కార్చుతూ కపట ప్రేమ చూపడం సిగ్గుచేటని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చిన ప్రభుత్వం మీది కాదా..? అని బి ఆర్ ఎస్ పాలనలోఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో వారి వివరాల రికార్డు కూడా లేకుండా చేసిన పాపం మీది కాదా.? దుయ్యబట్టారు. రైతులపట్ల మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్, హరీష్ రావుల డ్రామాలను రైతులు అర్థం చేసుకున్నారుకాబట్టే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండు సున్నా ఇచ్చిన సంగతి మరవవద్దని ఎద్దేవా చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల ప్రాజెక్ట్ కింద పంటలు చేతికందేవరకు సాగునీటిని అందిస్తామన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి దేవన్న పేట పంప్ హౌస్‌లో నుండి 800 క్యూసెక్కుల నీటిని సరఫరా చేయడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పసలేని విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చొరవ చేస్తే రైతుల్లో ప్రభుత్వం కు మంచి పేరు వస్తుంటే బి ఆర్ ఎస్ నాయకులు అక్కసుతో నీతి మాలిన విమర్శలు చేస్తున్నారని అన్నారు. రైతు ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంపై మాట్లాడే నైతికఅర్హత కేటీఆర్, హరీష్‌రావులకు లేదని జంగా రాఘవరెడ్డి స్పష్టం చేశారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఇఓ

నవతెలంగాణ-ఆత్మకూరు

పదో తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి నక్క విజయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో జిల్లా ప్రాథమికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 190 మంది విద్యార్థులకు 11 మంది ఇన్విజిలేటర్ లు, సెయింట్ థెరిస్సా హైస్కూల్లో కేంద్రంలో 230 మంది విద్యార్థులకు 13 మంది ఇన్విజిలేటర్ లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో 230 మంది విద్యార్థులకు 13 మంది ఇన్విజిలేటర్ లను నియమించినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్ లకు శుక్రవారం సిఎస్‌డిఓ హనుమకొండ కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై శిక్షణ నిర్వహించినట్లు ఎంఇఓ తెలిపారు. పరీక్షల సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు -ఎస్సై తిరుపతి. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఇంటర్నెట్ ,జిరాక్స్ సెంటర్లు, బుక్ స్టాల్ లు మూసివేయాలని ఎస్సై తిరుపతి తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 10 మంది పోలీస్ సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు ఎస్సై తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స నిమిత్తం ఏఎన్ఎం లను నియమించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన తెలిపారు.

యువ ఉత్సవంలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా



ఈనెల 25 న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తు న్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. గురువారం హనుమకొండలో నెహ్రూ యువ కేంద్రం కార్యాల యంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ నెల 25న ములుగు జిల్లా‌లోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలి యజేశారు. ములుగు జిల్లాలోని యువజన సంఘాలు, కళాశాల విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాకు 99080 69469, 9502449469. గల నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

రోడ్డు పనులు పూర్తి చేయించాలని వినతి

నవతెలంగాణ-నడికూడ



అసంపూర్తిగా నిర్మించిన రహదారితో పాదాచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని వెంటనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఆర్ఓ వైవీ. గణేష్‌కు ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ విలేకరులతో మాట్లాడుతూ నడికూడ మండలంలోని అంబాల పరకాల రహదారి నుండి కౌకొండ గ్రామానికి వచ్చే మూడు కిలోమీటర్ల రోడ్డుని గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించి కంకరపోసి అసంపూర్తిగా వదిలేయడంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కాంట్రాక్టర్, స్థానిక ఎమ్మెల్యేల నుండి ఎలాంటి స్పందన లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంత పెద్ద సమస్యకి కారకులైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పనిని త్వరగా పూర్తి చేయించాలని డిఆర్ఓ కు వినతి పత్రం అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, జిల్లా కన్వీనర్ మైదం రవి, ప్రధాన కార్యదర్శి బరిగెల బాబు, జిల్లా నాయకులు ఎర్ర ప్రసాద్, ఎల్ల స్వామి, పూరెల్ల విష్ణు, రమేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని ఇందిరానగర్ గ్రామ అంబేడ్కర్ సంఘాన్ని గురువారం ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా రాష్ట్ర అధికార ప్రతి నిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, జిల్లా కో-కన్వీనర్ సాతూరి రాజమౌళి, గొర్రె థామస్‌లు హాజరయ్యారు. గ్రామ నూతన శాఖ అధ్యక్షునిగా సందెల నరేష్, ఉపాధ్యక్షులుగా అల్లెపు కుమార్, గొర్రె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అంబాల చరణ్, సహాయ కార్యదర్శిగా సాతూరి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కర్రె రాజేందర్, కోరే రవీందర్, కార్యవర్గ సభ్యులుగా నమిండ్ల ప్రవీణ్, బొంకూరి రణధీర్, గద్దల రాజు,, సందేల మధు, మిట్టపల్లి పవన్, కడారి సందీప్, గొర్రె కమలాకర్, గొర్రె రజినీ కాంత్, గౌరవ సలహాదారులుగా కడారి రాజారామ్, కర్రె ఆయిల్ మల్లు, సభ్యులుగా మిట్టపల్లి దినేష్, మరియు తాడూరి కుమారస్వామిలను ఎన్నుకున్నారు.

వరంగల్ నిట్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్‌లోని జాతీయ సాంకేతిక సంస్థ రసాయన ఇంజినీరింగ్ విభాగం వజ్రోత్సవాల సందర్భంగా అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అండ్ నానోటెక్నాలజీస్-2025 అనే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో సంప్రదాయ దీప ప్రజ్వలన కార్యక్రమంతో సదస్సును ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు స్థిరమైన ఇంధన వ్యవస్థలు, నానో సాంకేతికతలు, గ్రీన్ కెమికల్ ప్రాసెసులపై చర్చించనున్నారు. ఈ సదస్సుకు వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఏఆర్సిఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్.విజయ్, ఐసిటి ముంబై వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పరాగ్ గోగటే, ఎన్ఐటి వరంగల్ రసాయన ఇంజనీరింగ్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎస్.విద్యాసాగర్, కన్వీనర్లు డాక్టర్ కెఎస్.రాజమోహన్, డాక్టర్ ఎ. లీలా మనోహర్, డాక్టర్ రమ్య ఆరగా వంటి ప్రముఖులు హాజరయ్యారు.అనంతరం పరిశోధనా సావనీర్‌ను విడుదల చేశారు.

భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జీడబ్ల్యుఎంసీ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలతో కలిసి పూడికతీత పనుల పురోగతి గురించి సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పూడికతీత గురించిన వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారిని ఒక్కరోజు లోనే పూర్త అయే విధంగా అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణ కోసం రెండు రోజుల్లో పెద్ద కంటైనర్ ఏర్పాటు తాగునీరు, కుర్చీలు సమకూర్చాలని పేర్కొన్నారు. విడతల వారీగా విధులు నిర్వర్తిం చేందుకు అక్కడ తగిన సిబ్బందిని ఏర్పాటు చేయా లన్నారు. కౌంట ర్లను ఏర్పాటుచేసి ఇబ్బందు లు రాకుండా చూసుకోవాలన్నారు. రాత్రి వేళ విధులు నిర్వర్తించేందుకు అదనపు సిబ్బంది నియమించా లన్నారు. రెండు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాల న్నారు. వీలైనన్ని విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపునకు ఒకే వైపు కాకుండా మరో మార్గం ద్వారాతరలించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డును సిద్ధం చేయాలన్నారు. సోమవారం నుండి రాత్రి వేళల్లోనూ మట్టిని తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. టెండర్ దారులు ఎంత త్వరగా మట్టిని తరలిస్తే అంత మంచిదని అన్నారు. అధికారులు, టెండర్ దారులు సమన్వయంతో త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న టెండర్ దారులతో మట్టి తరలింపునకు సంబంధించి కలెక్టర్ మాట్లాడారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎంవీఐ వేణుగోపాల్, భద్రకాళి చెరువు పూడికతీత మట్టి టెండర్ దారులు పాల్గొన్నారు.

23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా పూర్వపుజిల్లా సెక్రెటరీ సారంపల్లి వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐలో 1970 నుండి 2025 వరకు క్రియాశీలకంగా పనిచేసిన విద్యార్థి నాయకులు, కార్యకర్తలతో భగత్ సింగ్ వర్ధంతి రోజైన మార్చి 23న ఆత్మీయ సమ్మేళనాన్ని కాలోజి కళాక్షేత్రం, హనుమకొండలో నిర్వహిస్తున్నాము. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వపు జిల్లా సెక్రెటరీ సారంపల్లి వాసు రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతు ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాజీ యంఎల్‌సి, ప్రముఖ విద్యావేత్త, డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ అభ్యుదయ రచయిత, గోరేటి వెంకన్న యంఎల్‌సి, ప్రముఖ వాగ్గేయకారుడు ఎస్.వీరయ్య ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థి ఉద్యమానికి నేతత్వం వహించిన అనేక మంది ఇందులో పాల్గొనబోతున్నారు. గడిచిన 55 సంవత్సరాలలో ఎస్ఎఫ్ఐలో పనిచేసిన విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.. 1970 సంవత్సరంలో దేశంలో శాస్త్రీయ విద్యావిధానం కొరకు, బ్రిటీష్ నుండి వారసత్వంగా వచ్చిన మెకాలే విద్యా విధానాన్ని తిరస్కరించి మాతభాషలో విద్యా విధానాన్ని తీసుకరావాలని, లౌకిక విలువలతో కూడిన విద్యా వ్యవస్థ ఉండాలని, దేశంలోని ప్రజలందరికి ఒకే రకమైన కామన్ విద్యా విధానం కావాలని, చదువుకున్న వారికి ఉపాధి అవకాశాలు ఉండే రీతిలో దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చి దిద్దాలనే మహోత్తరమైన ఆలోచనలతో ఎస్ఎఫ్ఐ ఏర్పడిరది. ఎస్ఎఫ్ఐ ఏర్పడి నాటి నుండి పై లక్ష్యాల కోసం అనేక చరిత్రత్మకమైన పోరాటాలను నిర్వహించిందన్నారు. దేశంలో ప్రతిష్టాత్మకమైన జెఎన్‌యు, హెచ్‌సియు, జాదవ్‌పూర్ యూనివర్సిటి, ఢల్లీఅంబేద్కర్ యూనివర్సిటి లాంటి అనేక ప్రముఖ యూనివర్సిటిలలో విద్యార్థి సంఘాలతో నేతత్వం వహిస్తున్నది. అనేక మందిని దేశం గర్వించే రీతిలో దేశ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనమైన చరిత్ర ఎస్ఎఫ్ఐకి ఉన్నది. దేశంలో గడిచిన కాలంలో అనేక విచ్ఛిన్నకర, ఏర్పాటు ఉద్యమాలు తలెత్తిన సందర్భంలో ఎస్ఎఫ్ఐ దేశ ఐక్యత, సమగ్రతకోసం నిలబడిరది. మా దేహం ముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ వందలాది మంది ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన చరిత్ర ఎస్ఎఫ్ఐది. విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన వారందరిని మరొక మారు ఎస్ఎఫ్ఐ ఆశయాలను పునశ్చరణ చేసుకొని భవిష్యత్‌లో పురోగమన విధానాల వైపుకు నేటి విద్యా వ్యవస్థ, విద్యార్థులను కార్యోణ్ముకులను చేయడం కోసం ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యల పరిష్కారం కోసం, యూనివర్సిటిలలో డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పోరాడిరది. పాఠశాలలకు పక్కా భవనాల కోసం పోరాడి సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐది. ఇలాంటి పోరాటాల చరిత్ర కలిగిన ఎస్ఎఫ్ఐ యువతకు మార్గదర్శిగా ఉన్న భగత్‌సింగ్ వర్ధంతి రోజున ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం సముచితమని భావిస్తున్నాము. అందరు ఈ సమ్మేళనంలో పాలుపంచుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కి నాయకత్వం వహించిన వారందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు టీ. ఉప్పలయ్య రాగుల రమేష్, మెరుగు అశోక్, గానుగుపాటి గంగాధర్ రెడ్డి, బి.రెడ్డి సాంబశివ,దుగ్గెల తిరుపతి, మాజీ నగర కార్యదర్శులు గడ్డం రవి, బండి పర్వతాలు, మాజీ నగర అధ్యక్షులు ఎం హరి కిషన్ లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులు రాజీవ్ యువజన వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ భవాని నగర్లోని ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని, అర్హులైన నిరుద్యోగులు పథకంను సద్వినియోగం చేసుకోవాలనాష్ణరు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని, ఒక్కో లబ్ధిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎంఎల్ఏ శుభాకాంక్షలు తెలిపా రు. కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తతంగా తీసుకువెళ్లాలని, అలాగే టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహిం చబోతున్నామని, అలాగే మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశంకల్పించబోతున్న సందర్భంగా ధన్యవాదాలు తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పరకాల నియోజకవర్గ యువత తరపున ఎంఎల్ఏ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా?

చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?
కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్
బడ్జెట్ పై హనుమకొండ కేవీపీఎస్ నిరసన

నవతెలంగాణ-నయీంనగర్



2025- 26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రూ.40,231, 61, కోట్ల రూ. లతో ఎస్సీ ఎస్‌డిఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ విమర్శించారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామన్న వాగ్దానం ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్‌ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగితాల్లో అంకెలు పెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయట్లేదన్నారు. ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలన్నారు. దళితుల ఆవాసాలు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి మౌళిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని, రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ ఏ, బి, సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. 2024- 25 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదన్నారు, సబ్ ప్లాన్ నిధులలో జవాబు దారి తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు . లేనిచో దళితులందరినీ సమీకరించి ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు రేనుకుంట్ల చందర్, కోడెపాక సదానందం, దాసరి నరేష్, బొట్టు రాజేష్, బాషిపాక సురేష్, గుగ్గిళ్ళ మత్తయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్‌ను కలిసిన సీపీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ , ఎన్.ఐ.టి వరంగల్ డైరెక్టర్ బిద్యధర్ సుబుధి ని గురు వారం నిట్ కళాశాల లో మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పా గుచ్చాలను అందజేశారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్.ఐ లవణ్ కుమార్ వున్నారు.

రైతులకు సాగునీరు అందించాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్



రైతులకు సాగునీరు అందించాలనీ, సీనియర్ అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరికి ప్రోటోకాల్ పాటించడం కూడా తెలియదా అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.దాదాపు 20 సంవత్సరాల వివిధ పదవులను అనుభవించి,సీనియర్ అనీ చెప్పుకుంటున్న కడియం శ్రీహరికి తన పరిధి కాని దేవన్నపేట దేవాదుల పంప్ హౌస్‌ను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను ఆగమేఘాల మీద నీటిని విడుదల చేయాలని మోటర్లు ఆన్ చేయడం, అవి మొరాయించడం, ఇప్పటివరకు సాగు నీరు అందించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. జిల్లాలో ఇద్దరు మహిళా మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు ఉండగా వారికి ఎవరికి సమాచారం ఇవ్వకుండా, అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా హెలికాప్టర్లలో ఇద్దరు మంత్రులను తీసుకువచ్చి ఆయన ఒరిగే పెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. ఏది ఏమైనాప్పటికీ స్టేషన్ఘన్పూర్ ప్రజలకు కడియం శ్రీహరి తన నియంత పాలనకు జవాబు చెప్పవలసిన అవసరం ఎన్నో రోజులు లేదని అన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బండారు రవీందర్, కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రతాప్, లక్కా శ్రీనివాస్, బేరే మధుకర్, పొడి శెట్టి కరుణాకర్,మహేందర్, భూపతి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శాఖకే గతిలేని బడ్జెట్ రైజింగ్ తెలంగాణ ఎలా సాధ్యం

నవతెలంగాణ-నయీంనగర్/దామెర



అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు స్వయంగా ముఖ్యమంత్రి చూస్తున్న పశుసంవర్ధక శాఖకే కేటాయింపులు తగ్గిస్తే, రైజింగ్ తెలంగాణా ఎలా సాధ్యమవుతుందని రాష్ట్రంలో ఉన్న గొర్లకాపర్ల సంక్షేమానికి, జీవాల సంరక్షణకు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, దామెరో ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిరియాల రవి, గాజే రాజులు వేరువేరుగా విమర్శించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి పశు సంవర్ధక శాఖకు బడ్జెట్‌లో కేవలం రూ.1,674 కోట్లు మాత్రమే ప్రతిపాదించారన్నారు. పశువుల ఆరోగ్య సంవరక్షణను గాలికొదిలేసి కేవలం 6.25కోట్లుగా చూపారు. గొర్రెల పెంపకందార్ల ఊసేలేదని గొర్రెల పెంపకందార్ల ఫెడరేషన్‌కు ఒక్క పైసా ఇవ్వలేదని, గొల్లకురుమ ఆత్మగౌరవ భవనాలకు ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయింపులు పెంచాలి. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రెండో విడుత గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం, గొర్రెల భీమా, ప్రమాదాల్లో మరణించే గొర్ల కాపరులకు ఎక్స్‌గ్రేషియో, కాపరులకు పెన్షన్, జీవాలకు షెడ్లు, ఫెడరేషన్‌కు నిధులు, నూతన పశువైద్యశాలల నిర్మాణం కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేనిచో గొర్రెల కాపరుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని తెలిపారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

వల్లభాపురం హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పశుపతినాథ్ దేవాలయం అర్చకులు, ధూపదీప నైవేద్య సంఘం హనంకొండ జిల్లా కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, పద్మలత, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణలు

నవతెలంగాణ-ఆత్మకూరు

వ్యవసాయ యాంత్రీకరణ లు రైతులకు సబ్సిడీల పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి యాదగిరి తెలిపారు. సబ్సిడీ పై యాంత్రీకరణ లు బ్యాటరీస్ప్రేయర్ , పవర్ స్ప్రేయర్, రోటవేటర్, ఎంబి నాగలి, కెజ్ వీల్, కల్టివేటర్ మొదలగు లు పరికారాలు రైతులకు ఇవ్వడానికి అందుబాటులో రానున్నాయని, మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఒక ఫోటో లతో సంబంధిత రైతు వేదికలో ఏఈఓల వద్ద దరఖాస్తు చేసుకో వాలన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఒలంపిక్ అసోసి యేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ గురువారం క్షీరాభిషేకం చేశారు. క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.465 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, రమేష్ రెడ్డి, శ్యాం ప్రసాద్, అబ్దుల్లా ఖాన్, సారంగపాణి, ఆకుల సారంగపాణి, పవన్ కుమార్, కందుల సజన్ కాంత్, వెంకటస్వామి, ఠాకూర్ కార్తీక్ సింగ్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠా లు బోధించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం దేశిని లక్ష్మీనారా యణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎంఈఓ భిక్షపతి హాజరై మాట్లా డుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యా నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సారయ్య. మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గణపురం సూపరింటెండెంట్‌గా నాగేశ్వరరావు

నవతెలంగాణ-గణపురం



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా ఎం నాగేశ్వరరావు. గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా సూపరింటెండెంట్ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ములుగు ఎస్సీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న నాగేశ్వరరావును సూపరింటెండెంట్‌గా గణపురానికి బదిలీ చేశారు. నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టి ఎంపీడీవో ఎం భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ

ఇఫ్తార్ విందులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, ముస్లిం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచించారు. గురువారం కాటారం మండలంలోని బీఎల్‌ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం త్యాగానికి ప్రతీక అన్నారు. సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదినమని తెలిపారు. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు

10వ తరగతి పరీక్షలు



- జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలు, 3449మంది విద్యార్థులు
- ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు సమయం
- గంట ముందే చేరుకుంటే మంచిది
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్పిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో నేటి నుండి 10వ తరగతి పరీక్షలు షురూ కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుంది. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 121 పాఠశాలలకు చెందిన 1725మంది బాలురు, 1724మంది బాలికలు మొత్తం 3449మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణకు 12 జోన్‌ల్‌గా విభజించారు. 20మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20మంది డిపార్ట్మెంటల్ అధికారులు, సి కేంద్రాలకు ముగ్గురు కస్టోడీయన్స్, రెండు రూట్లుగా విభజించి ఇద్దరు రూటు అధికారులను, 2 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 2 సిట్టింగ్ స్క్వాడ్స్, 230మంది ఇన్విజిలేటర్లును,సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బ ందాలను నియమించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 143సెక్షన్ అమలులో ఉంటుంది. ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. విద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకుంటే మంచిదని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా రూట్ల వారిగా అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హైదరాబాద్ లోని ప్రభుత్వ పరీక్షల విభాగం కార్యాలయంలో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. 040 23230942, లేదా జిల్లాలో కంట్రోల్ రూమ్ సెల్ ఫోన్ 9885462305 నెంబర్లకు ఫోన్ చేయొచ్చు.



అన్ని ఏర్పాట్లు చేశాం : రాహుల్‌శర్మ, జిల్లా కలెక్టర్

10 పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం. నూరు శాతం ఫలితాలు సాధించాలి. పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ఉండండి.. తప్పక విజయం సాధిస్తారు. ప్రతి విద్యార్థికి 10వ తరగతి తొలి పట్టా... ఇదొక మధురమైన జ్ఞాపకం. భవిష్యత్తు ఉన్నత లక్ష్యాలకు దారిచూపే మార్గం. పరీక్షలల్లో విజయానికి ప్రణాళికా బద్ధంగా చదవాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించాలి. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. విశ్రాంతి, మంచి ఆహారం తీసుకోండి.మీరందరూ ఉన్నత శిఖరాలను సాధించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవలు అందించే భావి భారత పౌరులుగా ఎదగాలి.నేడు పది పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

జిల్లాలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం : ముద్దమల్ల రాజేందర్, డీఈఓ

జిల్లాలో ఈసారి నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా బోధన సాగింది. ఉత్తమ ఫలితాలు సాధనకై విద్యార్థులకు పునశ్చరణ తరగతులు, రెండుసార్లు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాం. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాం. ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి సన్నద్ధం చేశాం. గతేడాది వార్షిక ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచింది. ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటర్, ఓపెన్ స్కూల్ సొసైటీ తరహాలో 24 పేజీల ఆన్సర్ బుక్లెట్ ఇస్తారు. సైన్స్ ఈసారి రెండు వేర్వేరు రోజుల్లో(భౌతికశాస్త్రం, జీవశాస్త్రం) నిర్వహిస్తున్నారు. ఆ రెండు పరీక్షలతోపాటు ఒకేషనల్ పరీక్షలకు 12 పేజీల బుక్లెట్ ఇస్తారు. ఇక అదనపు షీట్లు ఇవ్వరు. విద్యార్థులు గమనించాలి.



ఇంటర్ విద్యార్థులు.. ఇంటిబాట

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియెట్ పరీక్షలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం, రెండవ సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిసాయి. దీంతో పరీక్ష కేంద్రం నుంచి బయటకు రాగానే విద్యార్థులు కేరింతలు కొట్టారు. స్నేహితుల నుంచి వీడ్కోలు తీసుకుంటూ త్వరలోనే మళ్ళీ కలుద్దామని ఇంటిబాట పట్టారు. పరీక్ష ముగిసి విద్యార్థులు హాస్టళ్లకు వచ్చేలోగా తల్లిదండ్రులు సిద్ధంగా ఉండడంతో లగేజీతో ఇండ్లకు బయలుదేరారు. చాలామంది ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడంతో బస్టాండ్లు కిటకిటలాడాయి. మండల కేంద్రమైన తాడిచెర్లలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన ఇంటర్ ఎగ్జామ్ సెంటర్‌లో పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లుగా కళాశాల ప్రిన్స్‌పాల్, డిఈసి మెంబర్ విజయ దేవి తెలిపారు. ఈనెల 5 తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ప్రధాన పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయన్నారు. చివరి రోజు ఎగ్జామ్స్ సెంటర్‌లో జనరల్ 126 విద్యార్థులకు గాను 122మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని. నలుగురు విద్యార్థులు గైరాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 15 మందికి గాను 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు పరీక్ష సెంటర్‌ను పరిశీలించి, పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అ న్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి పలు కాలనీల్లో రూ. 61లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పుల్లూరి రామయ్యపల్లిలో రూ.7లక్షలతో పెద్దమ్మల్లి టెంపుల్ కాంపౌండ్ వాల్ బోరు ఏర్పాటు, మంజూరునగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో రూ.4 లక్షలతో బోరు ఏర్పాటు, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రూ.10 లక్షల తో మంచి నీటి బోరు, వాష్ రూమ్ రిపేర్స్ పనులు, భూపాలపల్లిలో రూ. 20లక్షలతో యానిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు, కాకతీయ కాలనీలో రూ.5 లక్షలతో పోచమ్మతల్లి టెంపుల్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు, కారల్ మార్క్స్ కాలనీలో రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాల్‌లో సీసీ ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ పనులు, కారల్ మార్క్స్ కాలనీలో రూ.5 లక్షలతో హనుమాన్ టెంపుల్ మరమ్మతు పనులకు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలను సమా నంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. అనంతరం భూపాలపల్లి సుభాష్ కాలనీ లోని మజీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సన్మానం చేశారు. పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, అప్పం కిషన్, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, బుర్ర కొము రయ్య, అంబాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

చిన్న కాళేశ్వరం భూ సేకరణ సర్వే

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)


కాటారం మండలం గుండ్రాత్పల్లి పరిధిలోని మల్లారంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కాల్వల నిర్మాణానికి అధికారులు గురువారం భూ సేకరణ సర్వే పనులు చేపట్టారు. నీటి పారుదలశాఖ డీఈఈ ఉపేందర్, ఏ ఈఈ వెంకన్న, ఆర్ఐ వెంకన్న ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో పలువురు రై తులు అభ్యంతరం తెలిపారు. మల్లారంలో చేపట్టే పనుల అసైన్మెంట్లో మా ర్పులు చేయాలన్నారు. ధన్వాడ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే పనులపై రైతు లతో అవగాహన సమావేశం నిర్వహించారు. తమ విలువైన భూములు కో ల్పోయే అవకాశం ఉందని, పరిహారం పెంచాలని, ధన్వాడకు చెందిన రైతులు కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, ప్రొబేషనరీ ఎస్సై గీత, డీఐ రాములు, సర్వే యర్లు రవి ప్రకాష్, వినయ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ అధ్యాపక బృందం కాటారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని ప్రచార కరపత్రాలు పంపిణీ చేశా రు. విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న వివిధ కోర్సుల గురించి ప్ర త్యేకతలు, సౌకర్యాల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అకాడమిక్ కో-ఆర్డినేటర్ వేముల రమేష్, డాక్టర్ డి.శ్రీనివాస్, డాక్టర్ పోరిక రాజు, జి రమేష్, కే మున్నయ్య, వంగపల్లి పరశురాములు పాల్గొన్నారు. అదేవిధంగా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవ రణలో డాక్టర్ టి రజిత, సిహెచ్ రాజేందర్, జి రవీందర్, సల్లం రమ్య ప్ర చార కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.



పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ ఉప్పలయ్య

నవతెలంగాణ-గణపురం

నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య తెలిపారు. గురువారం పదవ తరగతి పరీక్ష ఏర్పాట్లు పరిశీలించారు. మండలంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గణపురం లోని ఆదర్శ మోడల్ పాఠశాల కళాశాలలో, చేల్పూర్ లోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రెండు సెంటర్లలో మొత్తం విద్యార్థులు 360మంది పరీక్ష రాయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివో సేవానాయక్, సీఎస్‌లు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన ఆమోదం దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన ఆమోదం దేశానికే ఆదర్శం అని, ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును గౌరవిస్తూ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని, అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్య7మని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరే షన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే జీఎస్సార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, బట్టు కరుణాకర్, బుర్ర కొమరయ్య, సాంబమూర్తి, అప్పం కిషన్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, అనిల్, సజ్జనపు స్వామి, నాయకులు తోట రంజిత్, బీర్తి పృథ్వీరాజ్, మహేందర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుల వాగుపై ఆనకట్ట నిర్మించాలి

- లక్నవరం ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగు నీరు ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా

నవతెలంగాణ - ములుగు

బొగ్గుల వాగుపై ఆనకట్ట నిర్మించాలని లక్నవరం ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగు నీరు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఈ అంజాద్ పాషా డిమాండ్ చేశారు. ములుగు మండలంలోని రామయ్యపల్లె గ్రామంలోని సంఘం గ్రామ కమిటీ సమావేశం వాంకుడోత్ వెంకటరామ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ... ములుగు మండలంలోని సుమారు 25 గ్రామాలకు ఒక్క పంట సాగునీరుకు నమ్మకం లేదన్నారు. అక్టోబర్‌లో వర్షాలు పడుతూనే ములుగు మండలంలోని ఏజెన్సీ ఇతర గ్రామాలకు పంటలు పండుతాయని అన్నారు. ములుగు మండలంలోని జగ్గన్నగూడెం లాలైగూడెం గ్రామాల మధ్య బొగ్గుల వాగు పై ఆనకట్ట నిర్మిస్తే కొత్తగూడ మండలానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటవుతుందని, 25 గ్రామాలకు సుమారు 10వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బొగ్గుల వాగుకు నిధులు కేటాయించి ఖర్చు పెట్టాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో దేవాదులకు, రామప్ప, లక్నవరం, గుండ్ల వాగు కాంతనపల్లి, పాలెం వాగు, మోడికుంటకు నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సకాలంలో ఖర్చుపెట్టి జిల్లా రైతాంగంకు సాగునీరందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా వాంకుడోత్ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ రాజు, ఉపాధ్యక్షులుగా సాధం రాములు,లావుడియా సాజన్, సహాయ కార్యదర్శిగా జగన్, కమిటీ సభ్యులుగా శంకర్, బద్రు లచ్చిరాం జోహార్, బాలు తదితరులను ఎన్నుకున్నారు.



2047 నాటికి సికిల్ సెల్ రక్తహీనతను అంతమొందించొచ్చు

- డీఎంహెచ్‌ఓ ఎన్ గోపాలరావు

నవతెలంగాణ - ములుగు



ప్రజలకు సికిల్ సెల్ వ్యాధి పట్ల చైతన్యవంతులను కావించినప్పుడే 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ రక్తహీనతను అంతమొందించవచ్చని డీఎంహెచ్‌ఓ ఎన్ గోపాలరావు తెలిపారు. ములుగులోని రోడ్లు, భవనాలశాఖ అతిథి గృహ సమావేశ మందిరంలో గురువారం జిల్లాస్థాయి శిక్షకుల సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనత మీద గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్ గణేష్, డాక్టర్ శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సికిల్ సెల్ బాధితులు పోషకాహారాన్ని తీసుకోవాలని, ఫోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని, శారీరక వ్యాయామం చేయాలని వివరించారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్వీబిడిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ పవన్‌కుమార్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేందర్ జిల్లా సికిల్ సెల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ డెమో సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణసంపత్ రావు, డీడీఎం ప్రవీణ్ నిఖిల్, డీఈవో కిరణ్ ములుగు జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

అంబాల పోషాలు మృతి తీరని లోటు : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంబాల పోషకాలు మృతి తీరని లోటు అని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో పార్టీ అధ్యక్షులు లాకావత్ నరసింహ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ తుమ్మల హరిబాబుతో కలిసి పోషాలు కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోశాలు కుమారులను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వర్ధం చందర్ రాజు తల్లి దశ దిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. పార్టీ కార్యకర్తచల్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధ పడుతుండగా పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మెన్ పోరిక గోవింద్‌నాయక్, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు లకావత్ నర్సింహానాయక్, జిల్లా నాయకులు ప్రదీప్ రావు,వెలిశాల స్వరూప, చందులల్, అజమెరా సురేష్, జి సాంబయ్య, చుక్క గట్టయ్య, మురళి, కొండా రమేష్, వెంకన్న, జి ఎలెందర్, పక ృద్దీన్, బోధ కనకయ్య, పురుషోత్తం చారి, మంత్య, తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలకు పటిష్ట భద్రత

- పస్రా ఎస్ఐ ఏకమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



10వ తరగతి పరీక్షలకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు. గురువారం మండలం లోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పస్రా సీఐ జి రవీందర్, ఎస్సై సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరేపటి నుంచి వచ్చే నెల ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, పరీక్ష కేంద్రాలవద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూ త్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి విద్యార్థులు సహకరించాలని సూచించారు.

యువ ఉత్సవంలో యువత పాల్గొనాలి

నెహ్రూ యువ కేంద్రం వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్

నవతెలంగాణ -ములుగు



ఏటూర్ నాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25 న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ములుగు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వ హిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. గురువారం సంబంధి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లా డుతూ జిల్లాలోని యువతకు వివిధ రకాలైన యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సంస్క తిక జానపద నృత్యం (గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ (గ్రూప్, వ్యక్తిగత), దీనిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ ప్రాన్ అనే అంశముపై పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులతోపాటు ప్రశంస పత్రం అందజేస్తారని అన్నారు. ఉత్సాహవంతులు రిజిస్ట్రేషన్, పూర్తి వివరాల కోసం 9908069469, 9502449469లో సంప్రదించాలని అన్వేష్ కోరారు.



సిద్ధమవుతున్న యూనిఫామ్‌లు

ఏకరూప దుస్తుల క్లాత్(వస్త్రం)మహిళా సంఘాలకు అప్పగింత

మండల విద్యాశాఖ అధికారి కేశవరావు, ఏపీఎం శ్రీనివాసరావు

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఏటా ఈకరూప దుస్తులను (యూనిఫాంలు) ఉచితంగా పంపిణీ చేస్తున్న, పాఠశాల పునః ప్రారంభం రోజు పాఠ్య, నోట్ పుస్తకాలతోపాటు యూనిఫామ్‌లను కూడా విద్యార్థులకు పంపిణీ చేయడానికి విద్యాశాఖ సన్నాహాలు చేస్తున్నది. అందులో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం 2025- 26 విద్యా సంవత్సరానికి గాను గురువారం తాడ్వాయికి చెందిన మహిళ సంఘాలకు, విద్యార్థుల యూనిఫాం "క్లాత్"(వస్త్రం) ను మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ఐకెపి ఏపీఎం శ్రీనివాసరావు, డిపిఎం చౌహాన్‌లు అప్పగించారు. జూన్ 12వ తేదీ వరకు పాఠశాల లకు పుట్టిన యూనిఫామ్ అందజేయాలని, తొందరగా యూనిఫామ్‌లు కుట్టి ఇవ్వాలని టైలరింగ్ చేసే మహిళా సంఘాల నాయకురాళ్ళకు తెలిపారు. తొందరగా కుట్టి ఇవ్వాలని కోరారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఎండుతున్న పంటలు

- సీపీఐ(ఎం) మండల నాయకులు ఏదునూరి మదార్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు రైతుల పంట పొలాలకు చెరువు నీళ్ల అందటం లేదని సీపీఐ(ఎం) మండల నాయకులు ఏదునూరి మదార్ అన్నారు .గురువారం ఈరవెన్ను గ్రామంలో సాయిచెరువు తూము నుండి వచ్చే నీటిని సీపీఐ(ఎం) బందం పరిశీలించింది. ఈ సందర్భంగా మదార్ మాట్లాడుతూ గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు కింద ఉండే సుమారుగా 300 ఎకరాల పంట పొలాలకు సాయి చెరువు ఆయకట్టు కాల్వను మరమ్మతు చేయకుండా దేవాదుల కాలువకు అడ్డుగా ఉన్నందున సాయి చెరువు నుండి వచ్చే నీరును పట్టించుకోకపోగా రైతుల పంట పొలాలకు నీరు అందకపోవడం వల్ల రైతులు యాసంగి పంటకు నీరందక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సాయి చెరువు ఆయకట్టు కాల్వను పట్టించుకొని నిర్మాణం చేపట్టి రైతులకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతులను ఐక్యంచేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కొనుకోటి బుచ్చయ్య, జక్కుల సోమన్న , కొంతం మహేందర్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులందరినీ బడికి పంపించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని విద్యార్థులను బడికి పంపించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి అన్నారు. గురువారం మసీదు సమీపంలోని గుట్టదడకు ఇల్లు నిర్మించుకొని ఉన్న పేదల సమస్యల గురించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అడిగి తెలుసుకున్నారు. పేదలు తమసమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకదృష్టి పెట్టానని తెలిపారు. విద్యార్థులను పాఠశాలలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూలం పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కామారపు సునీల్ తోపాటు స్థానికులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాగపురి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే నాగపూరి రాజలింగం గౌడ్, కాంగ్రెస్ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ లు గురువారం కలిసి అభినందనలు తెలిపారు. దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా బీసీ కుల గణన చేయడంతో పాటు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్‌బిల్లును అసెంబ్లీలో ఆమోదంపొందడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ బిడ్డగా తన వంతు తీవ్రంగా కృషి చేసిన పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే పార్టీ సంస్థాగత పదవులలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారిని కోరారు. దీనికి పీసీసీ చీఫ్ కూడా సానుమాజీకూలంగా స్పందించారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇంటినెంబర్లు కేటాయించాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ 2012-2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ తహసిల్దార్ టోకెన్ ఇచ్చిన లిస్టును మున్సిపల్ అధికారులకు ఇచ్చి సహకరించాలన్నారు.పట్టణంలోని ఇండ్లు లేని వారందరికీ శామీర్‌పేట గ్రామ శివారులో 1144 మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలు చూపించలేద న్నారు. అనేక పోరాటాలు నిర్వహించి అధికారుల ద్వారా స్థలాలను లేఔట్ చేయించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలకు ఇప్పించామన్నారు. కానీ వాటికి ఇంటి నెంబర్లు వేయమని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ కమిషనర్లకు వినతి చేసిన ప్రతి సందర్భంలో ఇంటి నెంబర్లు ఏప్రిల్ మొదటి వారంలో వేస్తానని హామీ ఇవ్వడం నెంబర్లు వేయకపోవడం దాటువేత ధోరణిని ప్రవర్తిస్తున్నారని అన్నారు. మౌలిక వసతులు మంచినీరు, కరెంటు, రోడ్లు సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్, బండ సౌందర్య, మారపాక సుధాకర్, బూడిద అంజమ్మ పాల్గొన్నారు.

ఛలో జనగామ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రా మంలో గౌడ సంఘం అధ్యక్షులు అంబాల యాదగిరిగౌడ్ ఆధ్వర్యం లో గురువారం పోస్టర్ గీత కార్మి కులు ఆవిష్కరించారు. కాం గ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలనే డిమాండ్‌తో ఈనెల 21న తలపెట్టిన ఛలో జనగామ పోస్టర్ ఆవిష్కరణ నెల్లుట్ల గౌడసంఘం కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7ను పురస్కరించుకుని జనగామ జిల్లాకు చెందిన చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డ్ కై ఔత్సాహిక చేనేత కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి తెలిపారు. చేనేత డిజైనర్ల లో వత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఈ అవార్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఏప్రిల్ 15లోపు చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో అందచేయాలన్నారు.

ఆలయ హుండీ ఆదాయం రూ.49 వేలు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.49,108 వచ్చినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2024 మే 17 నుంచి 2025 మార్చి 20 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు,308 రోజుల ఆదాయాన్ని గురువారం ఆలయంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మి పర్యవేక్షణలో లెక్కించారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశు సంపదతో ఆర్థికాభివృద్ధి : న్యాయమూర్తి రవీంద్ర శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి



పశుసంపదతో రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీం ద్ర శర్మ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల శ్రీ గౌరీ గోశాల ఆధ్వ ర్యంలో 62 గోవులను రైతులకు ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర శర్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గోశాల ద్వారా ఉచితంగా రైతులను ఆదుకోవడం అభినందనీయమన్నారు. గోశాల నుండి ఉచితంగా తీసుకువెళ్లే గోవులను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉచితంగా గోవుల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి రైతులకు సూచించారు. గోశాల గోవులను విక్రయించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు డివిఆర్ శర్మ ఎస్ఐలు దూలం పవన్ కుమార్, యాకూబ్ హుస్సేన్, మారం రవికుమార్, వేల్పుల దేవరాజు, దుంపల సంపత్‌లతోపాటు రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి అధికారులతో వడ దెబ్బ, తాగునీరు, సాగునీరు, ఉపాధి హామీ పనులు, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, ఇందిరమ్మఇళ్లు తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండలతీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ మాట్లాడుతూ ఎండలు మొదలైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలనే అంశంపై విస్తృత ప్రచారకార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా, మండల స్థాయిలోని ప్రతీ కార్యాలయంలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిధిలో, ఇలా అధిక రద్దీ ఉండే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్ లను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తర్మోమీటర్లు, మందులు, ఫ్లూయిడ్స్, ఐస్ ప్యాక్స్, బీపీ ఆపరేటర్స్, అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నీటి మళ్లింపు లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగుకు నీటిని అందించాలన్నారు. మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించి, సాగునీటిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రోజూ వారీగా నివేదికను సమర్పించాలన్నారు.

తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు వారి పరిధిలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను సజావుగా నిర్వహించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, దరఖాస్తుదారులు 25 శాతం రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గల ప్రజాపాలన సేవాకేంద్రాల్లో కూడా ఈ ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లించవచ్చన్నారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇప్పటి వరకు మార్కింగ్ ఇచ్చిన వాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు.



నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి

వేసవి కాలం దృష్ట్యా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల చివరి లోగా ఉపాధి హామీ కింద పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 97 శాతం పన్నులు వసూలైనట్లు కలెక్టర్ తెలిపారు. పన్ను వసూళ్లలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ నెల 30 వరకు 100 శాతం వసూళ్లు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. హీట్ స్ట్రోక్ కు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో డిపిఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఏసిపిలు భీం శర్మ నర్సయ్య, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత వివిధ శాఖల అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-లింగాలఘణపురం

పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన 39మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 39లక్షల 04వేల524లు విలువ గల చెక్కులను, అలాగే 43 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 17లక్షల 55వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 56లక్షల 60వేల 024రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 16న నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్,మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ,జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, డైరెక్టర్ నీలం మోహన్, తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూత్ లెవల్ ఏజెంట్‌లను నియమించండి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవల్ ల్లో తమ ఏజెంట్స్ లను నియమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 పైన గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 865 పోలింగ్ కేంద్రాలలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీ కి చెందిన బూత్ లెవల్ అధికారిని నియమించాలన్నారు. జనవరి 6 న ఓటరు జాబితా ని అన్ని పోలింగ్ స్టేషన్ లలో అందుబాటులో పెట్టడం జరిగిందని, నవంబర్ 29 తరువాత నుండి ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కోసం అలాగే ఓటరు లిస్ట్‌లో మార్పులు, చేర్పులు కోసం 3 నియోజకవర్గాల నుండి 13104 దరఖాస్తులు వచ్చాయన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఓటరు కి ఆధార్ కార్డు అనుసంధానం చేసే ప్రక్రియను జిల్లాలో మొదలుపెట్టామన్నారు. ఈ సమావేశం లో కలెక్టరెట్ ఏఓకే మన్సూర్, ఎలక్షన్ సెక్షన్ సూపర్ఇంటెండట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నుండి భాస్కర్, బీఆర్ఎస్ నుండి రవి, బిజెపి నుండి విజయ భాస్కర్, సి పి ఎం నుండి రమేష్, బి ఎస్ పి నుండి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా ?



- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు
- రాష్ట్ర బడ్జెట్‌పై జనగామలో కేవీపీఎస్ నిరసన

నవతెలంగాణ-జనగామ

కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తగ్గించుడు ఏంటని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్‌బాబు మండిపడ్డారు. గురువారం జనగామ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేవీపీఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ నిరసనలో పాల్గొన్న స్కైలాబ్ బాబు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 40,231,61, కోట్లతో ఎస్సీఎస్‌డిఎఫ్ క్రింద కేటాయించారని, కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని మండిపడ్డారు. బడ్జెట్‌ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. కాగితాల్లో అంకెలు పెద్దమొత్తాల్లో పెంచుతున్నారని, అవి ఖర్చు చేయట్లేదన్నారు. ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామని, రూ.12లక్షలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయి స్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల మౌలిక అభివద్ధికి కషి చేస్తామన్న మా ట నీటి మూటగా మారిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు. బడ్జెట్ పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్, జిల్లా అధ్యక్షులు తోటి దేవదానం, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లేర్లలలిత,కళ్లెపు శైలజ, నాయకులు మబ్బు ఉప్పలయ్య, గడ్డంయాదగిరి, బోట్ల శ్రావణ్, అరూరి కృష్ణ, గండమల్ల మనోహర్, చిలుముల్ల భాస్కర్, హసియా, మచ్చ సంధ్య, కాకర్ల రమేష్, చిరంజీవి, లక్ష్మి ,శోభ ,కవిత లావణ్య, మంజుల, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేస్తాం









సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో దానునాయక్ వర్ధంతి సభ

నవతెలంగాణ-జనగామ

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధతంగా నిర్వహించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం)జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జాటోత్ ధాను నాయక్ 75వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో కనకారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జాటోతు ధానునాయక్ సోదరులు, వారి కుటుంబం ఎనలేని త్యాగాలు చేసిందని తెలిపారు. ధానునాయక్ దళ కమాండర్‌గా ఉంటూ దొరలు భూస్వాముల ఆగడాలు నుండి ప్రజలను కాపాడడంలో రక్షణ కల్పించడంలో కృషి చేశారన్నారు. అదేవిధంగా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, 3వేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బండ సౌందర్య, సుధాకర్,లక్ష్మి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

దానునాయక్ ఆదర్శ ప్రాయుడు : ఝాన్సీరెడ్డి

కొడకండ్ల : భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన జాటోత్ దానునాయక్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండలంలోని మొండ్రాయి చౌరస్తాలో దానునాయక్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్‌తో పాటు కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామనాయకులు పాల్గొన్నారు.

దానునాయక్ సేవలు మరువలేనివి : సీపీఐ(ఎం)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదిరించి అమరుడైన జాటోత్ దాను నాయక్ సేవలు మరువలేని అనిసీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగార రమేష్ అన్నారు. గురువారం మండలంలోని మొండ్రాయి చౌరస్తా వద్ద ఉన్న దానునాయక్ విగ్రహానికి సీపీఐ(ఎం) నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.

దానునాయక్ పోరాటం చిరస్మరణీయం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దానునాయక్ పోరాటం చిరస్మరణీయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. దేవరుప్పుల మండలం పెద్ద తండాకు చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోతు దాణునాయక్ 75వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాణునాయక్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావతు సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, వీరమనేని యాకాంతరావు, గోనె మహేందర్‌రెడ్డి, బైరు భార్గవ్, లావుడియా భాస్కర్, ధారావతు రాజేష్‌నాయక్, బండిపెళ్లి మనమ్మ బీసు లలిత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ రంగాలకు బడ్జెట్లో ప్రాధాన్యత

సంక్షేమ రంగాలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత కల్పించారని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్ర సంక్షేమం కోసం, ప్రజాసంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. బడ్జెట్లో అన్ని వర్గాలకు, అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రాధాన్యత కల్పించారన్నారు. రాష్ట్ర ప్రగతి, అభివద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాలి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీరామ నవమి వేడుకలు అంబరాన్నంటే విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్నతో కలిసి మండలంలోని వల్మిడీ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేయాలని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శ్రీరామ నవమి వేడుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఏప్రిల్ 2 నుండి 12 వరకు జరిగే శ్రీరామ నవమి వేడుకల ను విజయవంతం చేయాలని సూచించారు. వేడుకల నాటికి ఆలయంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పర్వదనాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ ఇన్చార్జి ఈవో సల్వాది మోహన్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట



విద్యుత్‌షాక్‌తో ఓ వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మండలంలోని అలీంపూర్‌లో జరిగింది. వివరాల్లోకి వెళితే అలీంపూర్ గ్రామానికి చెందిన జ్యోతి అంజమ్మ (65) అనే వృద్ధురాలి కుటుంబ సభ్యులు నల్లా సంపులో మోటర్ వేసి నీటిని తోడేందుకు యత్నిస్తున్నారు. ఈ క్రమంలో మోటర్‌కు విద్యుత్ సరఫరా చేసే వైరు తెగి ఉండడాన్ని గమనించకుండా వైరుపై అడుగు వేయడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని జనగామ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి కూలి రూ.600 చెల్లించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి పనులను తక్షణమే ప్రారంభించి ప్రతి కూలికి రోజుకు రూ.600 చెల్లించేటట్లు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని మునిగల వీడు గ్రామంలో సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వ హించిన బృందానికి గురువారం వినతి పత్రాన్ని అందించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు



పనులు ప్రారంభించాలని, వ్యవసాయ పంట కాలువల మరమ్మతులు తక్షణమే చేపట్టి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని చేసిన కూలీలకు పే స్లిప్పులు ద్వారా డబ్బులు చెల్లించాలని, కూలీలకు 150రోజులు పనులు కల్పిస్తూ రోజు కూలి రూ.600 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బైసా లింగయ్య, ఎండీ యాకూబ్, వెంకటయ్య, సత్తయ్య, కిష్టయ్య, నరసయ్య, శ్రీను, మల్సూరు వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాల్లో తహసీల్దార్ పరిశీలన

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య సంద ర్శించారు. తొర్రూరు హై స్కూల్ సెంటర్లో చెత్తాచెదారం ఉండడం చూసి వారు సెంటర్ చీఫ్ సూపరిండెంట్ , హై స్కూల్ ప్రధానో



పాధ్యాయులు లక్ష్మీనారాయణను తక్షణమే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, విద్యుత్ సౌకర్యం, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. మిగతా సెంటర్లను కూడా సందర్శించి వసతులపై ఆరా తీశారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు.

బ్రాహ్మణపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లా డుతూ బ్రాహ్మణపల్లి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, ఎమ్మెల్యే మురళీ నాయక్ గ్రామ అభివృద్ధికి ఎంతో



సహకరిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందుతాయని, ప్రతీ పేదవాడి కలల కాంగ్రెస్ పార్టీతోనే నెరవేరుతాయని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ అఖిల్, గ్రామ కార్యదర్శి రమేష్, నాయకులు బొల్లి సారయ్య, బాలు, దరావత్ కీర్య, మాజీ వార్డు నంబర్ దరావత్ దేవేందర్, దరావత్ వీరన్న, భూపతి శ్రీను, మేరుగు మధు, దరావత్ రమేష్, డీ దేవేందర్, దొణికెల కుమారస్వామి పాల్గొన్నారు.

టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కొత్తగూడ ఎస్సై కుశ కుమార్

నవతెలంగాణ-కొతగూడ

పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కొత్తగూడ ఎస్సై కుశ కుమార్ సూచించారు. గురువారం మండలంలోని ఎదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశానికి ఎస్సై పోలోజు కుశ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సేవా భావానికి ప్రతిగా ఉపాధ్యాయులు ఎస్సైని



శాలువాతో సన్మానించారు. మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ తను రచించిన 'ఆది యోధులు-అజరామరులు' పుస్తకాన్ని బహుకరించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎండీ మస్తాన్, ధనుసరి అంజయ్య, వెంకటేశ్వర్లు, వేణు, కృష్ణమోహన్, ఎలేంద్ర, సుజాత, రామస్వామి, పిఎస్‌హెచ్ఎం కన్నయ్య, ముల్కం వీరస్వామి, ఈసాల లక్ష్మయ్య, సారంగపాణి, ధాత మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షల కిట్స్ అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిల్స్ ఉచితంగా అందించినట్లు ఎన్‌జీఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్,ప్రధాన కార్యదర్శి తాళ్ల మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎన్జీఎఫ్ ఆధ్వర్యంలో పరీక్షల కిట్ అందించి ఉత్తమ ఫలి తాలు సాధించాలని అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వ



హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సంపాదించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులచే సైన్స్ ఫెయిర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాఠశాలకు కొంత ఆర్థిక సహాయాన్ని ఎన్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అందించినట్టు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు సాయి ప్రసాద్ యాకుబు రెడ్డి అశోక్ సంపత్ అనిల్ ఎన్ జి ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఎస్‌కే బోలెషావాలి (55) తాగిన మైకంలో రంగాపురం గ్రామ శివారు గుగులోత్ చంద్రుకి చెందిన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి చనిపోయారు. మధ్యాహ్నం సమయంలో చేలక చుట్టు పక్కల రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందిచారు. తన కొడుకు సద్దాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజ్ తెలిపారు.

వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ-పెద్దవంగర

వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ల చిన్నారికి తీవ్ర గాయాల య్యాయి.ఈ ఘటన మండల కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగింది. చిలుక వెన్నెల-మహేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కూతురు నందిని అంగన్వాడీ నుండి తమ బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో వీధి కుక్కలు చిన్నారిపై దాడి చేశాయి. ఈ దాడిలో ఆమె ముఖం, తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స



నిమిత్తం బాలికను 108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వీధి కుక్కల బెడద అధికంగా ఉండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గత వారం రోజుల క్రితం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం సమీపంలో వీధి కుక్కలు స్వైర విహారం చేసి ఐదుగురిని కరిచింది. తరచుగా వీధి కుక్కలు పాదచారులను వెంబడిస్తూ, తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. కుక్కల భయంతో చిన్నారులు పాఠశాలకు వెళ్లడానికి జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వీధి కుక్కలబారి నుంచి ప్రజలు రక్షించాలని కోరుతున్నారు.

23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

-పూర్వ విద్యార్థుల సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మరిపెడ



మార్చి 23న హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడపట్ల రాజశేఖర్ కోరారు. మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐలో పని చేసిన వారందరూ సమ్మేళనంగా ఏర్పడడం శుభపరిణామమని తెలిపారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థుల సమస్యల కోసం మరిపెడలో ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తునఉద్యమించినట్లు తెలిపారు. కార్యకమంలో నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు కందాల రమేష్, గంధసిరి మహేష్, గుండగాని మధుసూదన్, సాయి కుమార్, నరేష్ పాల్గొన్నారు.

ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

భారీ ర్యాలీ, కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఇసుక సమస్యలు వెంటనే పరిష్క రించాలని, ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని, వెల్ఫేర్ బోర్డులో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్క రించాలని, వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువరం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. తర్వాత సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారి హేల్యానాయక్కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఆకుల రాజు, కుంట ఉపేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవఅధ్యక్ష కార్యదర్శులు బాణోత్



శంకర్, తాడబోయిన శ్రీశైలం మాట్లాడుతూ జిల్లాలో ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటన చేసిందని, అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. నదులు, ఏరులు, వాగులు,, చెరువులు, కాలువల్లో సహజ సిద్ధంగా దొరికే ఇసుక నేడు ఖరీదైన సరుకుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇసుక మాఫియా చేతిలో పడి బాగా ధర పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బోర్డు ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల నాయకులతో సలహా మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణానికి రూ.10లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, పెళ్లికానుకలను లక్ష రూపాయలకు పెంచాలని సిఐటియు నాయకులు కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు గారే కోటేశ్వరరావు, కారపాటి వెంకన్న,ఎల్. శ్రీనివాస్, భూక్యా రాము, భూక్య బిచ్యా, గుణగుంట్ల రాము, సిరిపురం శ్రీశైలం, పసుపులేటి యాదగిరి, ఎస్.కె మౌలానా, జడ శ్రీనివాస్, ముల్క మురళి, పొనుగోటి యాదగిరి, రహీం భాష, దస్తగిరి, కొండయ్య, ఈర్రి సుధాకర్, తూర్పాటి ప్రసాద్, మార్క సాంబయ్య, తడకమళ్ళ ఐలయ్య సిఐటియు నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, పాలబిందల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా నిధుల కేటాయింపు

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూతనందిస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా నిధుల కేటా యింపులు ఉంటాయని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్టు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీనం సింహపురం, కోడిపుంజులతండా, మొట్ల తిమ్మా పురం, కోటగడ్డ గ్రామాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లతో కలిసి గురువారం పలు అభివద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. మండలంలోని లక్ష్మీనరసింహాపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండాలో కోటి రూ.50లక్షలతో అభివద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురంలో రెండు కోట్లతో వంతెన నిర్మాణం, కోట గడ్డలో 4.72లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని, అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధి కారత కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి 3500పై చిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉంటున్నామని, ఐటిడిఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ..ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నారని, జిల్లాలోనీ తన నియోజక వర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం, వంతెనల నిర్మాణం వివిధ అభి వృద్ధి పనులకు సుమారు రూ.10కోట్ల వ్యయంతో శంకుస్థాపనలు చేయడం సంతోషకరంగా ఉంద న్నారు. బయ్యారం పెద్ద చెరువును ఆధునికరించాలని, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఉం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత ఉన్నత అధికారులు, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తగూడ : మండల కేంద్రంలోనిరైతు వేదికలో మంత్రి సీతక్క కళ్యాణలక్ష్మి, షాదీముబార్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రెవెన్యూడి విజన్ ఆర్డీవో కృష్ణవేణి, గంగారం తహసిల్దార్ ఏ రమాదేవి , కొత్తగూడ ఆర్ ఐ పరమేష్, జూనియర్ అసిస్టెంట్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో వంట సామాగ్రిని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. గత పాలకులు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని బలోపేతం చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యా విధానంలో భాగంగా ఏఐ (కత్రిమ) ఆధారిత విద్య అందించడానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని 557 ప్రభుత్వ పాఠశాలల్లో రూ.75లక్షల విలువైన వంట సామాగ్రిని పాఠశాలలకు అందించామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెనూ ప్రకారం రుచి, శుచి కలిగిన భోజనాన్ని అందించాలని అన్నారు. రాబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు ముత్యాల



పూర్ణచందర్, బానోత్ గోపాల్ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, వల్లపు లావణ్య, స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూరు : పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశ స్వినిరెడ్డి తొర్రూరు పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పలు వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించారు. స్థానిక ప్రజలు తాగునీటి సమస్య, డ్రైనేజీ లీకేజీలు, మురుగు కాల్వల నిర్వహణలో లోపాలు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పనులు జరుగు తున్నాయని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదు పాయాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పనులలో నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా అధికారులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ను పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ను త్వరలో పూర్తి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, ప్రజా ప్రతినిధులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, బ్లాక్ మరియు పట్టణ అధ్యక్షులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వంట సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలోని 557ప్రభుత్వ పాఠశాలలకు రూ.75లక్షల విలువైన వంట సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. మండ లంలోని అమ్మాపురం పాఠశాలలో ఈ సామగ్రిని అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ విక్రంరెడ్డి, మహబూబ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో ఉత్తన ఫలితాలు సాధించాలి

డీఈవో డాక్టర్ రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

రానున్న పదవ తరగతి పరీక్షలలో మహబూబాబాద్ జిల్లాను ఫలితాలలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు



అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం బాధ్యులు పోరాటాలే కాకుండా విద్యార్థులను పబ్లిక్ పరీక్షలు ప్రిపేర్ చేసేందుకు టాలెంట్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గతంలో కంటే మెరుగ్గా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మంచి ఫలితాలు తెచ్చేందుకు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు కృషి చేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతిబసు, పట్ల మధు, జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు వీరేందర్, వంశీ, మహేష్, సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు తగిన సౌకర్యాలు కల్పించాలి

మరిపెడలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మరిపెడ

నేటి నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులోని గిరిపురం కేజీబీవీ వసతి గృహం, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో, పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని



సూచించారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలన్నారు. అనంతరం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందుల స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని మెడికల్ సిబ్బందికి సూచించారు.ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, గ్రామపంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, డాక్టర్ స్వామి, సిబ్బంది ఉన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-గూడూరు

నేటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు 510మంది పరీక్షలకు హాజరు కానున్నట్టు జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పరీక్షలు హాజరై విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠ శాలలో 200 మంది విద్యార్థులు, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులు, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 160



మంది విద్యార్థులు, మొత్తంగా 510 మంది విద్యార్థులు మండలం నుండి పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారు. ఎం జె పి బాలికల పాఠశాల 70, కేజీబీవీ 40, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల దామరవంచ 71, ఆశ్రమ బాలికల పాఠశాల 60, ఆశ్రమ ఉట్ల మట్టెవాడ 14, సీతానగరం ఆశ్రమ పాఠశాల 48, గూడూర్ ఆశ్రమ బాలుర పాఠశాల 9, జిల్లా పరిషత్ పొనుగోడు పాఠశాల44, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల 27, జిల్లా పరిషత్ అయోధ్య పురం పాఠశాల 35, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 34, జిల్లా పరిషత్ మచ్చర్ల పాఠశాల 13, జిల్లా పరిషత్ తీగలవేని పాఠశాల 22, అరవింద పాఠశాల 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. మూడు సెంటర్లలో 31 మంది ఇన్విలేటర్లు హాజరుకానున్నారు.ఆయన వెంట జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్, చీఫ్ సూపర్డెంట్లు శ్రీనివాస్, సుజాత, వీరస్వామి, డిపార్మెంటల్ అధికారులు జిమ్మిలాల్, సాంబయ్య, బద్రులాల్, మండల విద్యాధికారి రవికుమార్ లు పాల్గొన్నారు

పార్ట్ టైం స్వీపర్లకు 7 నెలల వేతనం చెల్లించాలి

-మున్సిపల్ కమిషనర్ కలిసిన వినతి

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వివిధ పాఠశాలలో పని చేస్తున్న పార్ట్ టైం సీపర్లకు గత ఏడు నెలల నుండి జీతాలు లేవని, వెంటనే తమ జీతాలను చెల్లించాలని కోరుతూ మరిపెడ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వేడుకున్నారు. గురువారం మరిపెడ పురపాలక సంఘం కార్యాలయంలో ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. మున్సి పాలిటీ పరిధిలోని వివిధ పాఠశాలలో స్కానింజర్లు జనక అనిత, భాష్పంగు లచ్చమ్మ, గూడెల్లి మంగమ్మ, తదితరులు మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ తీర్మానం



ఆమోదం మేరకు జనవరి మే, వరకు పనిచేసినట్లు తెలిపారు. తమకు మరిపెడ మున్సిపాలిటీ నుండి జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించగా మున్సిపల్ కమిషనర్‌ను కలవండని ఆదేశించారు. కానీ కమిషనర్‌ను కలిసిన ప్రయోజనం ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ బాధలను అర్థం చేసుకొని ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జినక ఎల్లమ్మ, కందుల జయమ్మ, కొమ్ము మంగమ్మ ఆమ్మి, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడిగా చీపిరి యాకయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

కెవిపిఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడిగా మహబూబాబాద్ పట్టణం గుమ్మడూరుకు చెందిన చీపిరి యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలారామ్మూర్తి తెలిపారు. గురువారం జరిగిన కేవీపీ జిల్లా విస్తృత సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు సమక్షంలో ఎన్నికైనట్లు చెప్పారు. చీపిరి యాకయ్య మూడు దశాబ్దాలుగా సామాజిక ఉద్యమాలలో పాల్గొంటున్నారని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఎస్సీ ఎస్టీ కమిషన్ సాధించిన పోరాటంలోఆయన పాల్గొన్నారని తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ శేషం



ప్రశాంత్, సదువాల అనిల్‌కుమార్, నిడిగొండ చంటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్‌లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిన్నా లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల యాకూబ్, మందుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

- ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి

నవ తెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఆర్టీసీ డిపోలో నేడు శుక్రవారం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ వి పద్మావతి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివద్ధికి మీ యొక్క విలువైన సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివద్ధికి సహకరించగలరని అన్నారు.

సీతారాంపురం ప్రధాన రహదారిపై విరిగిన చెట్టు

నిలిచిపోయిన రాకపోకలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం సీతారాంపురం గ్రామంలోని ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి ఒక పెద్ద చెట్టు విరిగింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. విరిగిన చెట్టును ఎవరు తీయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ ప్రధాన రహదారి వెంట బంగ్లాపల్లి, సీతారాంపురం, కొండాపురం, రంగారావుపల్లి, గుర్రంపేట, తదితర గ్రామాల ప్రజలు ఆ దారి వెంట రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈ క్రమంలో చెట్టు విరిగిపడి ఉండడంతో ఆటోలు. ద్విచక్ర వాహనాలు. స్కూల్‌వ్యాన్లు రాక ప్రజలు, విద్యార్థుల నానా ఇబ్బందులు పడ్డారు.

రుద్రారం పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో రుద్రారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం, పాఠశాల వార్షిక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు అనిశెట్టి శైలజ మాట్లాడారు. విద్యార్థుల బోధన అనంతరం సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో ప్రతి పనిని బాధ్యతగా తీసుకొని క్రమశిక్షణతో నిర్వహించాలని అన్నారు. అప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రగిరి శ్యామల,ఉపాధ్యాయులు అరుణ, శ్రీధర్, వెంకట్ రామ్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ వాచర్ల ఆందోళన



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ అటవీశాఖలో తాత్కాలికంగా ప్లాంటేషన్ వాచర్లుగా విధులు నిర్వహిస్తున్న జంగ పోచ య్య, బూడిద రామయ్య, మంత్రి బాణయ్య జంగ సమ్మయ్య,ఇందారపు సమ్మయ్య, గంట నరేష్, వేల్పుల ఓదెలు, కందుగుల సమ్మయ్య తదితరులు గురువారం కొయ్యూర్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొందరికి ఆరు నెలల, మరి కొందరికి మూడు నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయని, సం బంధించిన అధికారులను అడిగితే పట్టించుకోవడం లేదని వాపోయారు. తాము ఫారెస్ట్ నర్సరీలో నీళ్ల పట్టడం, ప్లాంటేషన్‌లలో నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టడం, అటవీ సంపద,జంతువుల సంరక్షణ కోసం తమ వంతుగా విధులు నిర్వహించామని చెప్పారు. ఇప్పటికైనా ఫారెస్ట్ ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంత్రి శ్రీధర్‌బాబును గురువారం కాటారం మండలంలోని మంత్రి స్వగ్రామం ధన్వాడలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఖమ్మం పల్లి నుంచి మండలంలోని తాడిచెర్ల, కిషన్ రావుపల్లి మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం 33.70 కోట్ల నిధులు మంజూరు, అటవీశాఖకు పరిహారం చెల్లించడానికి ప్రత్యేక జీవో 113 తీసుకరావడమే కాక రూ.4.67 కోట్ల నగదు పరిహారం చెల్లించి అటవీశాఖ అడ్డంకులు తొలగించేలా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మండల చిరకాల కోరిక తీర్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, పీఏసిఎస్ ఇప్ప చైర్మన్ మొండయ్య, కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా గాకె రాజేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా జిల్లా కేంద్రంలోని జవహర్ కాలనీకి చెందిన కప్పల రాజేష్ (డాన్స్) మాస్టర్‌ను నియమిచినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎలిశా గురువారం నియమాక పత్రాన్ని అందజేశారు. గత కొంతకాలంగా క్రిస్ట్ యన్ల వవస్థలో జరుగుతున్న దాడులను నివారణకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ లో కమిటీలు వేయడం జరుగుతున్నదని అన్నారు. అందులో భాగంగా జిల్లా లో రాజేష్‌ను జిల్లా అధ్యక్షుడుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఏలిశా తెలిపారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఎలిశాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్వయం ఉపాధికి రాజీవ్ యువ వికాసం

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి రాజీవ్ యువ వికాస పథకం తో మేలు జరుగుతుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భట్టు కరుణాకర్ తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కక, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దామోదర రాజనర్సింహల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కొన్ని లక్షల మంది యువత వ్యాపారం చేసుకునేలా అవకాశాన్ని కల్పించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బడితల ప్రసాద్,అఖిల్, అజయ్, రాజు, తిలక్, ప్రేమ్, తరుణ్, నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రూ.5000 అదనపు ఆదాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా గురువారం మహదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించారు. కొబ్బరికాయల వేలంలో రూ.48,500 రాగా గత సంవత్సరం రూ.42,500 వచ్చింది. లడ్డు వేలంలో రూ.87,500 రాగా, గత సంవత్సరం రూ.82,500 వచ్చింది. ఈ సంవత్సరం అదనంగా రూ.5ఆదాయం అదనంగా వచ్చినట్టు దేవస్థానం పూజారి చిరునగిరి నవీన్ చారి గురువారం తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో పెట్రోల్‌తో వ్యక్తి హల్చల్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో వళ్లం కుంట గ్రామానికి చెందిన నార శంకర్ అనే వ్యక్తి పెట్రోల్ బాటిల్ తో హల్చల్ చేసినట్లుగా తెలిసింది. అయితే బాధితుడు తన కుటుంబానికి సంబంధించిన భూమికి సంబంధించిన రికార్డులను అప్పటి వీఆర్ఏలు లేకుండా చేసి, వేరే వారికి అక్రమ పట్టా చేశారనే అక్కసుతోనే వెంట తీసుకొచ్చిన పెట్రోల్ బాటిల్‌ను ఆర్ఐ టేబుల్‌పై గట్టిగా కొట్టడంతో ఆర్ఐ,జూనియర్ అసిస్టెంట్‌పై పడినట్లుగా తెలుస్తోంది. వెంటనే రెవెన్యూ అధికారులు పోలీసులకు సమాచారం అందించి, బాధితునిపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.అయితే బాధితుడు మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.



నూతన తహసీల్దార్‌కు కాంగ్రెస్ సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో గురువారం నూతన తాసిల్దార్ జె సురేష్‌బాబును తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా నిలుస్తూ విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా చూడాలని తెలిపారు. రెవెన్యూ, భౌగోళిక పరిస్థితులు ప్రజల సమస్యలు తదితర అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ సాంబయ్య, మై సర్పంచ్ సునీల్, నర్సింహ స్వామి, నాయకులు మరి నరేష్ తుర్క వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో 'ఉపాధి' కష్టాలు !

- పని ప్రదేశంలో సౌకర్యాల కొరత
- అందుబాటులో ఉండని మెడికల్ కిట్లు
- నీడ, తాగునీటికి సైతం తిప్పలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతుంది. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఇలాంటి తరుణంలో మట్టి పనులు చేయడం ఉపాధిహామీ కూలీలకు కష్ట సాధ్యంగా మారింది. పైగా పని ప్రదేశాల్లో నీడ సౌకర్యం ఉండటం లేదు. ఎవరికి వారే తాగునీటి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అత్యవసర మెడికల్ కిట్లు కూడా అందుబాటులో లేకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

మల్హర్‌రావు మండలంలో 8,492 వేల పైచిలుకు జాబ్ కార్డులు ఉండగా, 5,838వేలకు పైగా కూలీలు ఉపాధిహామీ పనులకు వెళ్తున్నారు. ఉపాధిహామీలో గతంలో ఫిబ్రవరి నుంచి మే వరకు కూలీలు చేసిన పనికి 30 శాతం అదనపు భత్యం చెల్లించేవారు. ప్రయాణ, కరువు భత్యం (టీఏ, డీఏ) ఖర్చు కింద గడ్డపారకు రూ.10, తట్టకు రూ.5, మంచినీటికి రూ.5, ఐదు కిలో మీటర్లకు పైగా దూరం నుంచి వచ్చేవారికి రూ.20 చొప్పున చెల్లించేవారు. వీటితో పాటు పని ప్రదేశంలో నీడ సౌకర్యం కల్పించి విశ్రాంతి తీసుకునేలా చూసేవారు. రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం వీటన్నింటిని నిలిపివేయడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండలో ఎక్కువ సమయం పనిచేయడం ద్వారా కూలీలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. పని ప్రదేశంలో తాగునీరు సరిపడా లేకపోవడంతో నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. నీడ సౌకర్యం లేకపోవడంతో కూలీలు శారీరకంగా బలహీనమవుతారు. ఎండల ద్వారా చర్మ సమస్యలు, అలసట, తలనొప్పి వంటివి ఎదురవుతాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఉపాధి పనులకు వెళ్లే కూలీలు తగినంత నీరు తాగాలి. శరీరం డీహైడ్రేషన్ కాకుండా చూసు కోవాలి. పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్, నిమ్మరసం ఉండేలా జాగ్రత్తలు పాటించాలి. ఎండలు తీవ్రంగా ఉన్నప్పుడు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటలు వరకు పనిచేయడం మానుకోవాలి. ఉదయం, సాయంత్రం పని చేయడం మంచిది. పని మధ్యలో చిన్న విరామం తీసుకోవాలి. శరీరం అలసిపోయినట్లు అనిపిస్తే నీడ చాటున కూర్చోవాలి.తలనొప్పి, మైకం, వాంతులు, చెమట ఆగిపో వడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే



వైద్యులను సంప్రదించాలి. బాధిత వ్యక్తిని నీడ ప్రదేశం లోకి చేర్చి నీటితో శరీరాన్ని తుడవాలి.ఉప్పు శక్కెర కలిపిన ఆహారం పండ్లు తీసుకోవడం ద్వారా శరీరంలోని శక్తి లవణాలు నిల్వ ఉంటాయి.పని ప్రదేశానికి సమీపంలోని వైద్య కేంద్రం వివరాలు కలిగి ఉండాలి.

సౌకర్యాల కల్పనకు చర్యలు

పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అవసరమైన మెడికల్ కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్యప్రాథమిక ఉప కేంద్రాలకు నివేదించి తెప్పించుకోవాలని సిబ్బందిని ఆదేశించాం. పని ప్రదేశంలో నీడ, తాగునీటి సౌకర్యం సైతం కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.

-ఈజీఎస్ ఏపీఓ హరీష్



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, రాజీవ్ యువ వికాసం బిల్లులను ఏకగ్రీవంగా తీర్మానించినందుకు గురువారం మండల కేంద్ర ప్రధాన కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పింగిలి జ్యోతి , మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ములశంకర్ గౌడ్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, నందరాజు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి పార్టీ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, సిఆర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ పర్లపల్లి కుమార్, మార్కెట్ డైరెక్టర్ మటిక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : గత ప్రభుత్వం చెయ్యలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అన్ని హామీలను నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నది. రాజీవ్ యువ వికాసం పథకాన్ని హర్షిస్తూ గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల కొన్ని పథకాలు ఆలస్యం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుతో న్యాయం : కాంగ్రెస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదంతో ఎస్సీ ఎస్సీ ఉపకులాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఎస్సీ ముఖ్య నాయకుల సమావేశం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పరిధిలో సాంబయ్య అధ్యక్షతన జరిగింది. సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 30 సంవత్సరాలకు పైబడి ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ గోపి దాసు ఏడుకొండలు, బుసాపురం మాజీ సర్పంచ్ పాలెం యాదగిరి, బుసాపురం ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు తిప్పారపు రాజబాబు, పస్రా గ్రామం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ శ్రీను, చల్వాయి గ్రామ కమిటీ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక బత్తిని లుకాస్, ఎస్సీ సెల్ మండల నాయకులు నద్దునూరి రతన్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గణపురం

ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందినందుకు గురువారం మండల పరిధి కేటీపీపీ అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశ్రీ పురస్కార అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి కెటిపిపి మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.మాదిగ ఉద్యోగులు డివిజనల్ ఇంజనీర్ నందిపాటి భాస్కర్ గారు సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. అంజయ్య. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రెనుకుంట్ల కిషన్, జెరిపోతుల నర్సయ్య. మారెపల్లి రాజు, కెమిస్ట్ నాగయ్య, ఓంఅండ్ఎం, ఆర్టీజన్ కార్మికులు చిలువేరు మల్లయ్య, కొడెపాక రత్నాకర్, మోరె రవి, జెల్ల నాగేందర్, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, దామోదర్, తిరుపతి, శంకర్, ప్రశాంత్, సంపత్ భద్రయ్య, రమేష్ రాజేందర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-రేగొండ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశంలో వర్గీకరణ బిల్లు అన్ని పార్టీల ఎమ్మెల్యేలు మంత్రులు ఏకగ్రీవంగా ఆమోదించిన సందర్భంగా గురుఆరం మండల పరిధి గాంధీ చౌకి వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు మైస రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలువేరు సంపత్. జిల్లా అడ్వకేట్ బోట్ల సుధాకర్. నాయకులు కోలెపాక సాంబయ్య, రెంటాల రఘుపతి, గుర్రం రఘుపతి, భిక్షపతి, గడ్డం నరేష్, ఆయా గ్రామాల ఎమ్మార్పీస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం

నవతెలంగాణ - ములుగు

ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, 42శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాద శ్యామరావు అన్నారు. గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ రవి, కిసాన్ సెల్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకటే శ్వర్లు, మల్లంపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ చెరుకుపల్లి శ్రీకాంత్, మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, జిల్లా అసంఘటిత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు కొంగరి నరేందర్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ అఫ్రిద్, దిరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి,ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపీరు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి మాట్లాడారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ బిల్లు 42శాతం, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, జిల్లా ఎస్టీసెల్ కార్యదర్శి సవేందర్, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,మాజీ సర్పంచ్ అశోక్ రావు, నాయకులు కేశారపు చెంద్రయ్య,జక్కుల వెంకటస్వామి యాదవ్,అడ్వాల మహేష్, మేనం సతీష్, తదిరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రంలో కులగణన సర్వే చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్ , ఏబీసీడీ వర్గీకరణ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టిన సందర్భంగా గురువారం మహా దేవపూర్ మండలం కేంద్రంలో శ్రీపాద ఉగ్రం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి,ఆకుతోట సుధాకర్, మాజీ శేఖర్ బ్యాంక్ చైర్మన్ వామన్‌రావు కాంగ్రెస్ నాయకులు ధర్మయ్య కోట సమ్మయ్య,ఉస్మాన్, ప్రదీప్ రామారావు, చేకుర్తి శంకర్, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు..

కూరగాయల మార్కెట్ ఆవరణలో..

మహాదేవపూర్ మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఆవరణలోని గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ హాజరై మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ బిల్లు 42శాతం, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన రేవంత్ రెడ్డిని, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కుల సంఘాల నాయకులు, సట్ల మురళీ, దేవరావు గడ్డం స్వామి,తిరుపతి, డాక్టర్ ఆబీబ్, సతీష్, తడకల జగదీష్,రామస్వామి, కేదారి ప్రవీణ్ కుమార్,చంద్రయ్య,లక్ష్మణ్,జాగ తి మహేష్, మహబూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గణపురం

బీసీలకు చట్టసభలలో 42శాతం రిజర్వేషన్‌లి కల్పించినందుకు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల ములుగు ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సహచర మంత్రివర్గం, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిరుద్యోగ యువత కోసం రాజు యువ వికాస పథకం ప్రారంభించినందుకు పాలాభిషేకం చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ తెలిపారు భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అరుముల్లా ఎల్ల స్వామి, రైతు విభాగం మండల అధ్యక్షుడు. చింతరెడ్డి సమ్మిరెడ్డి, మాజీ కోఆప్షన్ ఎండి చోటే మియా, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ, మహిళా కాంగ్రెస్ భూపాలపల్లి బ్లాక్ అధ్యక్షురాలు బల్మూరి సరస్వతి. తదితరులు పాల్గొన్నారు



ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

నవతెలంగాణ - ములుగు

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అనంరం కళాశాల జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పిచ్చుకల పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యత తీసుకొని వ్యవహరించినప్పుడే వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పిచ్చుకల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. నగరీకరణ, కాలుష్యం, గ్రీన్హౌస్ ప్రభావం, రసాయనిక భోజన పదార్థాల వినియోగం వల్ల పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందన్నారు. పిచ్చుకలకు గూళ్ల ఏర్పాటు, తాగునీటి పాత్రల ఉంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి బాలయ్య, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే సరిత, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు బి శిరీష, కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి బాలయ్య, డాక్టర్ ఎస్ కవిత, డాక్టర్ కే సరిత, డాక్టర్ డాక్టర్ పి నాగమణి, బి. శిరీష, డాక్టర్ బి జగదీష్, డాక్టర్ ఎం అనిల్ కుమార్, డాక్టర్ పి విజిత, షరీఫా తదితరులు పాల్గొన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ స్ఫూర్తితో యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ 94వ వర్ధంతి సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్ స్మారక వారోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. నేటి యువత సామాజిక, రాజకీయ ఆర్థిక రుగ్మతలపై పోరాటం చేయాలని ప్రవీణ్ అన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ జగదీష్ మాట్లాడుతూ... సాటి మనుషుల ప్రాణాలు కాపాడడం కోసం బ్లడ్ డొనేషన్ లాంటి క్యాంప్ నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, వాటిని అధిగమించి సేవా కార్యక్రమాలతో విద్యార్థులను యువతులను చైతన్య పరచడంలో డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ముందుంటుందని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్ పాషా మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌కు నిజమైన నివాళి అంటే యువత మతోన్మాదం మీద సామాజిక రుగ్మతల పై పోరాటం చేయటమే అన్నారు. భగత్ సింగ్ ఆశయాలు ముందు తీసుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు రవీందర్, రంజిత్ నవీన్, రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, తోకలా రవి నాయకులు బాలేశ్వార్, సాధు రాకేష్, చరణ్, నరేష్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ



నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో సాధారణ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నవతెలం గాణతో మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఉద్యోగులు ఎటు వంటి కోరికలు కోరవద్దని సీఎం అనడం బాధించిందని అన్నారు. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని మాత్రమే అడుగుతున్నారన్నారు. గత ప్రభుత్వం కూడా సభలలో ఉద్యోగులను కేవలం గొంతెమ్మ కోరికలు కోరేవారిగా చిత్రిస్తూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను అపహస్యం చేసేలా ప్రవర్తించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ పునరాలోచన చేసి వారి డిమాండ్లు పరిష్కరించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అన్ని నెరవేర్చినప్పుడే ఉద్యోగులు ప్రభుత్వాన్ని విశ్వసిస్తారని అన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించాలి

రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

వేసవిలో మంథని నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. గురువారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధి అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని కాటారం, భూపాలపల్లి డివిజన్లలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో 30 బోర్లు నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, అవసరం ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో మినీ స్టేడియం, చిల్డ్రన్ పార్కు



నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామాలలో సోలార్ పవర్ ద్వారా నీటి మోటార్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.సి.ఆర్.ఆర్ ద్వారా ఉట్ల పోచమ్మ దామర కుంట నుండి మానేరుకువెళ్ళే రోడ్డు, ఒడుపులవంచ గ్రామాలలో నాలుగు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. వాటి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. ఏసిడిపి నిధుల ద్వారా నిర్మాణంలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కేంద్రంలో మంజూరు చేసిన కూరగాయల మార్కెట్, కమ్యూనిటీ హాలు నిర్మాణాలను టెండర్లను పిలిచి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్‌కు అంబులెన్సు, వైకుంఠ రథాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఏర్పాటు చేయాలని తెలిపారు. కాటరం సబ్ డివిజన్ కేంద్రం, మహదేవ్ పూర్ మండల కేంద్రాల్లో ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు పంపాలని ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అన్నారు. చెరువుల నిర్మాణం పనులు భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ అయితా ప్రకాశ్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరె, సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, డిఆర్డిఒ నరేష్, డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని దళితకాలనీకి చెందిన జీపీసిబ్బంది ఈరంటి యాకయ్య, పాలకుర్తికి చెందిన సోమయ్య, అయ్యంగారిపల్లి శివారు ఎల్లమ్మ గడ్డతండా, సిరిసన్నగడెం,పాలకుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల మృతి చెందడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాలకుర్తి గ్రామానికి చెందిన కత్తుల సోమలక్ష్మిని గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించడంతోపాటు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించారు.

కొడకండ్ల : మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యానికి గురై మృతి చెందిన కుటుంబాలను గురువారం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీరెడ్డి పరామర్శించారు. మండలంలోని గిర్నితండాకు చెందిన ధారావత్ లక్ష్మి ధారావత్ బిచ్చ, లక్ష్మక్కపెల్లికి చెందిన చుక్క కిష్టయ్య, మండల కేంద్రం హేమలత చారి కుటుంబాలను పరామర్శించి సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అందే యాకయ్య, సురేష్‌నాయక్, రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బీసీలకు విద్యా ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేసినందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి రెడ్డి చిత్రపటాలకు ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, నాయకులు ఎద్దు హరీష్,మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, ఇజ్జగిరి రాములు, ఆముదాల మల్లారెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి ,గిద్దల రమేష్, గణపురం నాగేష్, మల్లవరం అరవింద్ రెడ్డి, సూత్రపు రమేష్, పెనువెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రోడ్డు ప్రమాదానికి గురైన యువజన కాంగ్రెస్ నాయకుడు అంబాల పూర్ణచందర్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ పక్షాన అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దిలీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రేమిడి, నితిన్, మంద రాజు, తదితరుల ద్వారా ఐదు వేల రూపాయలు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం నెల్లుట్ల గ్రామంలో ఇటీవల ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి రావుల కష్టయ్య మరణించగా గురువారం వారి స్వగృహంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ , దుసరి గణపతి , భూషిగంపాల ఆంజనేయులు , జిల్లా యూత్ కార్యదర్శి చిటకోరు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్ , పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు , దామెర నాగరాజు , దేవరాయ రాజు , గండి సుకేష్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ ముచ్చర్లకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు సంద్ర కార్తీక్ తండ్రి సంద్ర సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆవుల పవన్ కళ్యాణ్, వీర సుధాకర్, నరేష్, దేవరకొండ అనిల్ జట్టి యుగేందర్, మంద రాజు, రేమిడి నితిన్, మట్టెడ భరత్, మట్టెడ కరుణాకర్, రాము, ఏలియా, రాజు, రాజేందర్, సంపత్, మొగిలి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

దాతల సహాయం అభినందనీయం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

అనాథ విద్యార్థులకు దాతల సహాయ సహకారాలు అభినందనీయమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ఉర్దూ, అరబి మద్రాస పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 25 అనాథ విద్యార్థులకు జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదర్ రంజాన్ వేడుకల సందర్భంగా దుస్తులను అందజేయడంతో మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ 25 మంది పేద అనాథ విద్యార్థిని విద్యార్థులకు మదర్‌దుస్తులను అందించడం అభినందనీయ మన్నారు. దాతల సహకారాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదారులను విద్యార్థిని విద్యార్థులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కష్ణమూర్తి, వీరమనేని యాకాంత రావు, పెనుగొండ రమేష్, కమ్మగాని నాగన్న గౌడ్, ధరావత్ రాజేష్‌నాయక్, ధరావత్ సురేష్ నాయక్, గోని మహేందర్ రెడ్డి, బైరు భార్గవ్, ముస్కు సుధాకర్, లావుడియా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-పాలకుర్తి

నేటి నుండి జరిగే పది పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మూడు గురుకుల పాఠశాలలు, 5 ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లోని 646 మంది విద్యార్థిని విద్యార్థులు 10 పరీక్షలు రాయనున్నారని తెలిపారు. గూడూరు ఉన్నత పాఠశాలలోని 46 మంది ఇప్పగూడెం ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పాలకుర్తి లో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏ,బీ కేంద్రాలు, పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ఏ,బీ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోని ఏ కేంద్రంలో 170 మంది, బి కేంద్రంలో 170 మంది, పాలకుర్తి ఉన్నత పాఠశాలలోని ఏ కేంద్రంలో 148 మంది, బి కేంద్రంలో 132 మంది పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. పరీక్షల కేంద్రానికి విద్యార్థిని విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం 9 గంటల 35 నిమిషాల వరకు విద్యార్థిని, విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని, ఉదయం 9:35 తర్వాత ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. నాలుగు పరీక్ష కేంద్రాల్లో నలుగురు సిఎస్ లతో పాటు నలుగురు డి ఓ లు, నలుగురు సిట్టింగ్

స్క్వాడ్స్, 37 మంది ఇన్విజి లెటర్లను నియమించామని తెలిపారు. పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై రాకూడదని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులను తమ తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకురావాలని, ఆటోలు, బస్సులలో రావాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని లక్ష్మీనారాయణపురంకు చెందిన బొడిగే సోమయ్య, గూడూరు శివారు జానకిపురంకు చెందిన గడ్డం యాకయ్య, గూడూరుకు చెందిన పలువురు బిఆర్ఎస్‌కార్యకర్తలు మృతి చెందగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి, మతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, నాయకులు దొంతమల్ల గణేష్, మల్యాల పరుశరాములు, గూడ దామోదర్, బొడిగే ప్రదీప్, పాము శ్రీనివాస్,చెరిపెల్లి విజయ్‌కుమార్, యాకయ్య, ఐలోని పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

నవతెలంగాణ-దామెర

పదవ తరగతి పరీక్ష కేంద్రమైన జెడ్పీహెచ్ఎస్‌లో వద్ద ఈనెల 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. పరీక్షా సమయంలో పరిసరాల్లోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు ముసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

వేలేరు పాఠశాలను సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-వేలేరు

ట్విన్నింగ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం వేలేరులోని జెడ్ పి హెచ్ఎస్‌ను మండలంలోని యుపిఎస్ గుండ్ల సాగర్ విద్యార్థులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి, జెడ్పిహెచ్ఎస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ఎంజి రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ప్రైవేట్ పాఠశాలవైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఆర్థిక భారాన్ని తగ్గించుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి, జెడ్ పి హెచ్ ఎస్ వేలేరు ఉపాధ్యాయులు, యుపిఎస్ గుండ్ల సాగర్ హెచ్ఎం శ్రీనివాస రాజు, ఉపాధ్యాయులు బి శ్రీనివాస్ రెడ్డి, రాజన్ బాబు, పద్మలత, అనూష, సిఆర్‌పి మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని కొప్పూరు గంగిరెద్దుల కాలనీకి చెందిన గంట రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వసంత చారిటబుల్ ట్రస్టు ద్వారా మతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, నాయకులు చిట్కూరి అనిల్, వల్లపు మహేందర్, తాళ్ల ప్రవీణ్, గద్ద ఐలయ్య, కొయ్యడ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాహార్తి తీర్చి ఆదుకోండి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పశువుల దాహార్తిని తీర్చి రైతులను ఆదుకోవాలని,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆయన. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎండ కాలం వచ్చేసింది ఈ వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా పెరగడం వలన చెట్లు ఎండి పోవడమే కాకుండా, ఊరు బయట ఉన్న కుంటలు చెరువులలో ఎండ తాకిడికి నీరు లేకుండా మొత్తం ఎండిపోతుంది.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన లబ్ధిదారులకు గురువారం రూ.1లక్ష 35వేల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన-సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పొడిశెట్టి అశోకచారి కి రూ.1లక్ష 9వేలు, రామ ఉమాకు రూ.26వేల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల రాజేందర్, పస్తం శంకర్, మచ్చర్ల స్టాలిన్, సారం చిన్ని, గొలుసుల సంతోష్, పులిచేరు రామకష్ణ, పత్రి రాజేష్, లింగస్వామి, ల్యాగాల బిక్షపతి, రవి, సురేందర్, ప్రభాకర్, సురేష్, ఏకాంబ్ర చారి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కండ్ల అద్దాలు పంపిణీ

నవతెలంగాణ తొర్రూరు

విద్యార్థుల భవిష్యత్తుకు దృష్టిలోపాలు కారణం కాకుండా సవరించడంలో రాష్ట్ర బాలస్వస్థ్య కార్యక్రమం ముందుంటుందని తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి ప్రియాంక అన్నారు. గురువారం ఆర్‌బిఎస్‌కే తోరూర్ టీం ఆధ్వర్యంలో స్థానిక సోషల్ వెల్ఫేర్, ఎంజేపీ పాఠశాలలో విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్బిఎస్కె తొర్రూరు టీం గత నెలలో చేసిన స్క్రీనింగ్ పరీక్షలలో అవసరమైన విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ నందన, రేణుక, నిర్మల, అక్షిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెలకు సన్మానం

నవతెంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన గోనెల రవీందర్‌ను మెపా ఆధ్వ ర్యంలో సన్మానం చేశారు. గోనెల ఇంటి వద్ద మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ నేతృ త్వంలో పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సామాజిక తరగతికి చెందిన గోనెల రవీందర్ అట్టడుగు స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగారని, అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక ముదిరాజ్ బిడ్డ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికకావడం పట్ల గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో మెపా డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ధోని చేరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శిగా దండు చిరంజీవి, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, చుట్టాకుల శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

22న అన్నారం షరీఫ్ తై బజార్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 22న (శనివారం) తై బజార్ వేలం నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీఓ పాక శ్రీనివాసులు, స్థానిక పంచాయతీ కార్యదర్శి మొయినోద్దిన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2025-2026నకు గాను గ్రామంలోని వివిధ రకాల పన్నులు వసూలు చేయు అధికారం కోసం అనగా 01- 04- 2025 నుండి 31-03-2026 వరకు వేలం పాట కోసం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్సిపాలిటీ కార్మికులకు ఒక్క పూటసెలవు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-నర్సంపేట


వేసవిలో ఎండలు తీవ్రమవుతున్నందున మున్సిపల్ కార్మికులకు ఒక్క పూట సెలవు ఇవ్వాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు.గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరుగు తున్నందున కార్మికులు పనులు చేయలేకపోతున్నారని వడదెబ్బతో అస్వస్తత పాలవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోజంటికీ 40డిగ్రీల ఎండ తీవ్రత పెరుగుతుందని, కార్మికులు ఎండదెబ్బతో ఆసుపత్రిలలో చికిత్స చేసు కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే ఒక్క పూట మాత్రమే పనులు చేయిం చాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాల్ కార్మికులు చిలపాక యశోద, హన్మకొండ మరియ, ఉమా, ఉపేంద్ర, ఎల్లమ్మ, ఎలిషా పాల్గొన్నారు.



కృత్యమేళాతో విద్యార్థుల్లో సజనాత్మకత పెంపు

నవతెలంగాణ-రాయపర్తి

కృత్యమేళాతో విద్యార్థుల సృజనాత్మకత పెంపొందుతుందని మండల ఇంచార్జ్ ఎంఈఓ మా మునూరి శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో కృత్య మేళా నిర్వ హించారు. ప్రతి పాఠశాల నుంచి సృజనా త్మకతను పెంపొ ందించే బోధన, అభ్యసన సామగ్రిని (టీఎల్ఎం) ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... విద్యార్థులకు దృశ్య రూపకంగా బోధన నేర్పిస్తే వారు విద్యలో మెరుగ రాణిస్తారని తెలిపారు. కృత్యమేళాలో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుందని కొనియాడారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుమ్మరి బాబురావు, బిల్లా రాజేంద్రప్రసాద్, కొత్తూరు కాంప్లెక్స్ సీఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు.



మామిడి రైతు శేఖర్‌రావుకు సన్మానం

నవతెలంగాణ వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గంలో 14వ డివిజన్‌లో మామిడి పండ్ల మార్కెట్‌ను మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి ప్రారంభించారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మామిడి రైతు వర్ధన్నపేటకు చెందిన అడ్వకేట్ శేఖర్‌రావును మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాలువాతో సత్కరించారు.

కంటమహేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామంలో గురువారం శ్రీ కంఠ మహేశ్వరస్వామి సుర మాంబ నూతన దేవాలయం ప్రారంభోత్సవ కార్య క్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మె ల్యేలు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, పర్వతగిరి సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం, నాయకులు బూర శ్యామ్,వెంకన్న పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

ఎంఈవో గాయపు లింగారెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ గాయపు లింగారెడ్డి తెలిపారు. పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సి) కార్యా లయంలో చీఫ్ సూపరింటెంట్‌లు, డిపార్మెంటల్ ఆఫీసర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం పర్వతగిరి మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని,ఉన్నత పాఠశాలలో 200మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 179మంది, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయంలో 157మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారనితెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాల సెంటర్‌లో చీఫ్ సూపరింటెంట్‌గా పాక రమేష్‌బాబు, డిపార్మెంటల్ ఆఫీసర్‌గా పి.కుమారస్వామి, ఆదర్శ పాఠశాలలో చీఫ్ సూపర్డెంట్‌గా ఎస్. హేమమాలిని, డిపార్మెంటల్ ఆఫీసర్‌గా ఏ. కిషన్‌రావు, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో చీఫ్ సూప రింటెంట్‌గా డి రవికుమార్ డిపార్మెంటల్ ఆఫీసర్‌గా వి వెంకటనారాయణ విధులు నిర్వహించనున్నారని తెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 13మంది ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాలలో 12మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు.

వర్ధన్నపేట : పదోతరగతి విద్యార్థులకు నేటి నుండి వార్షిక పరీక్షలు ప్రారంభంకానున్నాయి. నేటి నుంచి ఏప్రిల్ 4వరకు జరగనున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మొత్తం పదో తరగతి చదివిన 392మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు గాను రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక సెంటర్‌తో పాటు పుస్కోస్ పాఠశాలలో మరో సెంటర్ ఏర్పాటు



చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యంతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే సెంటర్‌లో 200మంది, పుస్కోస్ పాఠశాలలో 192విద్యార్థులు హాజరు కానునన్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాలలో పరిశీలించేందుకు 11 మంది ఇన్విజిలేటర్లతో పాటు ఇద్దరు సూపర్వైజర్లు, మరో ఇద్దరు అబ్జర్వర్ పర్యవేక్షించనున్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కారుణ్య జ్యోతి పాఠశాల కేంద్రాలలో సర్వం సిద్ధం అయినట్లు ఎంఈఓ అనురాధ అన్నారు. నేటి నుండి ఏప్రిల్ నాల్గవ తారీకు వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేశామని ఎంఈఓ అనురాధ, ఎస్సై గోవర్ధన్ అన్నారు. మండలంలో తెలుగు మీడియం 5మంది విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం 349మంది విద్యార్థులు మొత్తం 354మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో పాల్గొంటారని తెలిపారు. తెలుగు మీడియం విద్యార్థులు నలుగురు బాలురు, ఒక్కరు బాలిక, ఇంగ్లీష్ మీడియం బాలురు 1080 మంది, బాలికలు 169 మంది 10వ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం

నవతెలంగాణ-వేలేరు

పెరిగిన పారిశ్రామికరణ నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక వేలేరు పీఎంశ్రీ తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకుంటే మన మనుగడే ప్రశ్నార్ధకమని హెచ్చరించారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ పిట్టల రవిబాబు మాట్లాడుతూ రేడియేషన్ ప్రభావంతో పిచ్చుకలు విలుప్త జీవుల శ్రేణుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందారు. పర్యావరణ సమతుల్యత కోసం పక్షులని జంతువులని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వేసవిలో పక్షుల దాహార్తి తీర్చడం కోసం మట్టి చిప్పల్లో నీటిని,



ధాన్యాన్ని ఇంటిముందు ఉంచాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక హనుమకొండ ప్రెసిడెంట్ రవి, శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పర్యావరణం పట్ల జంతువుల పట్ల బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ కొన్నె మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరం

మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టడం అన్ని వర్గాల ప్రజలకు సంతప్తినిచ్చిందని అన్నారు. మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు, రైతన్నలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న పలువురు పాల్గొన్నారు

పర్వతగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తి



కలుగిచేలా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటిని అన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే సీఎం, డిప్యూటీ సీఎం అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చిన బడ్జెట్ ఆమోదయోగ్యంగా ఉందన్నారు.

'రాజీవ్ యువ వికాసం' పట్ల హర్షం

సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నెల్లికుదురు


నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం అమలు రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటాలకు గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్ది రాజేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు.. రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల యువత వెనుకబాటుకు గురై అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్



రావుల సతీష్ ఏం ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌నాయక్, మండల నాయకులు ఆకుతోట సతీష్, మౌనేందర్, బండి గుట్టయ్య, దాసరి ప్రకాష్, యాకూబ్, భీమన్న, రాజు, బాబురావు, క్రాంతి కుమార్, శ్రీకాంత్, నరేష్, బోజియా, హనుమంతు, బోళ్ళు లింగమూర్తి, కుమార్, నవీన్ నరేష్ పాల్గొన్నారు.

జాటోత్‌ఠాను నాయక్ వర్ధంతి వేడుకలు





నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాటోత్ ఠానునాయక్ 76 వర్ధంతిని పూలమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువత ఠాను నాయక్ స్ఫూర్తితో ఉద్యమాలలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం,ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టేలా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ నాయకులు కిషన్‌నాయక్, గుగులోతు శంకర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్, అశోక్ నాయక్ , బి. బుజ్జి, జి .లక్ష్మి అడ్వకేట్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : తెలంగాణ గిరిజన లంబాడి ఉద్యమ నాయకుడు జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి వేడుకలను గురువారం గిరిజన లంబాడీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా టీజీ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రూప్లా నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు భూక్య రవి నాయక్, ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు బాబు మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు ఉద్యోగ సంఘ నాయకులు బానోతు సుధాకర్ నాయక్, అజ్మీర కోటేశ్వరరావు, ధరావత్ మంగిలల్ నాయక్, భానోత్ రవీందర్, టిటిఎఫ్ మండల అధ్యక్షులు బావ సింగ్, బిచ్చ, బాలాజీ, శ్రీకాంత్, శ్రీను, నరేష్, హరి, చంటి పాల్గొన్నారు.



కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య అధికారి నిఖిల అన్నారు. ఉన్నత అధికారుల సూచనల మేరకు కేజీబీవీ పాఠశాలలో విద్యాభ్యాసం చేసన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, పి.హెచ్. ఎన్ వి కోమల, హెల్త్ సూపర్వైజర్ హెప్సీబా, ఏఎన్ఎం మాధవి, ఆశలు నిర్మల, శ్రీలత, పుష్ప, ఏఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి పేదలకు వరం

నవతెలంగాణ-చిన్న గూడూరు

అనారోగ్యాలపాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రాంరెడ్డి అన్నారు. గురువారం వారి నివాసంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేరుస్తుందని వ్యాఖ్యానించారు. మండల వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురై అనారోగ్య పాలైన ఆసుపత్రిలో చేరిన తమకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి, ఉగ్గంపల్లి గ్రామ అధ్యక్షులు గండ్ల భద్రయ్య, ఉపాధ్యక్షులు డిఎస్ మేష్యు, సేవాలాల్ సేన అధ్యక్షులు జగన్, నాగ్యా, శ్రవణ్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ బిల్లు విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో బిల్లు పాస్ అయినందున ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి పార్టీ జాతీయ నాయకులు జిల్లా ఇంచార్జ్ గుగ్గిళ్ల వీరయ్య మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గౌరవ పద్మశ్రీ మందకష్ణ మాదిగ వారి ఫోటోకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, మందుల కష్ణమూర్తి, సోమవరపు మదర్, మాకాల సారయ్య పాల్వాయి మల్లేష్ మిట్ట గడుపుల జలంధర్ జల్లెయ్య ఏకాంబరం, ఎంఎస్పి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కొత్తగూడ :ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పద్మశ్రీ మందకష్ణ మాదిగ చిత్రానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమం లో జిల్లా ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ, ఎమ్మెసఫ్ మండల అధ్యక్షులు మాజీ కొట్టే శ్రీను మాదిగ, మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి ప్రభాకర్ మాదిగ, కార్యదర్శి మిడతపల్లి విక్రమ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



బీసీ బిల్లు ఆమోదంపై సీఎం అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్

బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపచేసినందుకు బీ.సీ కుల సంఘాల ఐక్యవేదిక పక్షాన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఆ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని హస్తినాపూరి కాలనీలో సీనియర్ అడ్వకేట్ కొండ బత్తుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడారు. మోడీ సర్కారుపై ఒత్తిడిని పెంచి పార్లమెంటులో బి.సి.బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించడానికి కీలక భూమిక పోషించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంధసిరి ఉప్పలయ్య, కేదాసు మనస్వినిలతో పాటు వివిధ బిసి కుల సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు గుంజె హనుమంతు వడ్డెర, ముల్కు కష్ణమూర్తి పద్మశాలి, డాక్టర్ నవీన్ గౌడ్, జొన్నాయి కోడే శోభారాణి మున్నూరు కాపు, ఆవుల సీతయ్య, షేక్ మీరా సాహెబ్, కంభంపాటి విజయ్‌గౌడ్, దుగ్గి రవి రజక, గొల్ల గోపు నాగరాజుయాదవ్, పుల్లూరి కృష్ణగౌడ్, రమేష్, వంగా వెంకటరమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.